నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు 8



# కండువా భారమాయెనే!?

**పార్టీ కండువా లేకుండా అసెంబ్లీకి వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**

**తాటిపర్తికి క్లాస్ పీకిన జగన్**

**ఇండికేషన్స్ మరోలా ఉన్నాయంటూ ఆగ్రహం**

**జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చ**



సూర్యప్రతినిధి, ఒంగోలు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ కండువాల వ్యవహారం ఆ పార్టీ అధినాయకుడిలో కలవరం రేపింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి అసెంబ్లీకి వచ్చినప్పటికీ ఒక్క ఎమ్మెల్యే మాత్రం ఆ పార్టీ కండువా కప్పుకోకుండా సభకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాడిపర్తి చంద్రశేఖర్ సమావేశాలకు వైసిపి కండువా లేకుండా పాల్గొనడం జగన్మోహన్‌రెడ్డికి కలవర పాటు తప్పలేదని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ మెడలో పార్టీ కండువా లేకపోవడంతో గమనించిన జగన్మోహన్‌రెడ్డి చంద్రశేఖర్‌కు క్లాస్ తీసుకున్నట్టు సమాచారం. చంద్రశేఖర్‌ని ఇండికేషన్స్ మరోలా ఉన్నాయి, ఏం చెప్పదలుచుకుంటున్నావు, మిగిలిన వారి ఆలోచన కూడా మారే అవకాశం ఉందంటూ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌పై జగన్ ఫైర్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారం ప్రకాశం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

## కోరిన కోర్కెలు తీర్చే

# శ్రీ నిర్మమహేశ్వర స్వామి

**26న మహాశివరాత్రి జాగారం - 27న వైభవంగా రథోత్సవం**

**విద్యుత్ దీపాల వెలుగులో ఆలయం**

5 లో...



# ఫలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృషి

**సీఎం, ఉప ముఖ్యమంత్రిలకు పలుమార్లు వినతి**

**స్పందించి నివేదికలు రూపొందించాలని ప్రభుత్వం ఆదేశాలు**

**కురిచేడు-దొనకొండకు రూ.25 కోట్లతో ప్రాథమిక అంచనా**

**చందలూరు టు అబ్బాయిపాలెంతో పాటు ఎనిమిది రహదారులకు దాదాపు రూ.35 కోట్లు అవసరం**

**త్వరలో నియోజకవర్గంలో రహదారులకు కొత్తరూపు**



దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలసిన ప్రతిసారి నియోజకవర్గ అభివృద్ధి గురించి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పలుమార్లు విన్నవించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన నిధుల మంజూరుకు వచ్చే తొమ్మిదో ఫైనాన్సు బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దర్శి అభివృద్ధిలో రహదారుల ఏర్పాటు ఒక ముందడుగుగా చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రోడ్లను పట్టించు కోకుండా ప్రజలకు నరకం చూపిం చారన్నారు. ఎనిమిది నెలల కూటమి పాలనలో మనం గ్రామీణ రోడ్లను పూర్తి చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే గ్రామాలలో రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణాలు చేపట్టామని, మరో ఐదు కోట్లతో ప్రధాన రహదారుల్లో మరమ్మతులు చేపట్టినట్టు చెప్పారు. ముఖ్యంగా దర్శి నియోజకవర్గంలోని గ్రామాల లింకు రోడ్లు అదేవిధంగా కురిచేడు - దొనకొండ ఆర్అండ్‌బి ప్రధాన రహదారి విస్తరణ పనుల అంచనాలు రూపొందించాలని ఆదేశాల ఇవ్వడం జరిగిందన్నారు. కురిచేడు - దొనకొండ రోడ్డు రూ.25 కోట్లతో ప్రాథమిక అంచనాలను ఇప్పటికే పంపామని తెలిపారు. అదేవిధంగా పంచాయతీరాజ్ పరిధిలోని గ్రామీణ రోడ్లు ప్రధానంగా తాళ్లూరు మండలంలో శివరాంపురం టు తూర్పు గంగవరం, తాళ్లూరు టు గుంటిగంగ, తాళ్లూరు టు కుంకుపాడు. ముండ్లమూరు మండలంలో ఈదర టు వేముల వయా కొమ్మవరం, కురిచేడు మండలంలో

మిగతా 3లో

# పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

**జిల్లాలో 36 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ**

**సీసీ కెమెరా పర్యవేక్షణలో పకడ్బందీగా జరగాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జె.వెంకటమురళి**



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. సోమవారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష నిర్వహణపై వీక్షణ సమావేశం ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లతో జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి వీక్షణ సమావేశం

మిగతా 3లో

# పి-4 సర్వేను వేగవంతం చేయాలి

**సచివాలయ ఉద్యోగులు చురుకుగా పని చేయాలి**

**పింఛన్ల పంపిణీ నగదు విషయంలో జాగ్రత్తగా ఉండాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పి - 4 సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన పెన్షన్‌ల పంపిణీ ఉంటుందని, రెండో తేదీ ఆదివారం అయి నందున ఈ సర్వేను ఈ వారంలోనే పూర్తి చేయాలని స్పష్టం చేసారు. క్షేత్ర స్థాయిలో సచివాలయ సిబ్బంది మరింత

మిగతా 3లో



## చంద్రకళ పార్కు సుందరీకరణ పనులు పరిశీలించిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 18 వ వార్డ్ సత్యనారాయణ పురం తెదేపా ఇంచార్జ్ చేజర్ల సతీష్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆదేశం మేరకు రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళ పార్కును సుంద రీకరణ పనులు కాంట్రాక్ట్ పద్ధతులో ప్రారంభించారు. జరుగుతున్న పనులను సోమవారం దగ్గర ఉండి పర్యవేక్షించారు పురపాలక కమిషనర్. ఎన్నడూ లేనివి ధంగా పార్కు లో జంతువుల ఆకృతిలో మలచిన మొక్క లు,రకరకాల పూల మొక్కలు ఇలా అందమైన వాతావ రణంలో త్వరితగతిన సుందరీకరణ పనులను పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డిని ఆదేశించారు.

## ‘సూర్య’ కథనానికి స్పందన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం గ్రామ శివారు మన్నెం వారిపాలెం వద్ద ఉన్న మంచి నీటి పంపు లు దొంగతనానికి గురయ్యాయని వచ్చిన వార్తకు గ్రామ పంచాయతీ వెంటనే స్పందించారు. ఈ ప్రాంతంలోని ప్రజలు, వ్యవసాయదారులు, కూలీలు ఇబ్బందులు పడకు ండా సోమవారం ఉదయం మంచినీటి పంపును వేయించారు. ఈ మంచినీటి పంపు మూలంగా మాకు ఎంతో మేలు జరిగిందని మన్నెంవారిపాలెం ప్రజలు, రైతులు, కౌలుదారులు, వ్యవసాయ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను అధికారులకు వార్తా కథనం ద్వారా తెలిపిన నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వెంటనే స్పందించి మా సమస్యను పరిష్కరించిన గ్రామపంచాయతీ వారికి ఈ సందర్భంగా ఇక్కడి ప్రజలు, రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తున్న పిట్టలవాని పాలెం - కొత్తపాలెం ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన వేసిన ఈ మంచినీటి పంపు అనేకమంది ప్రజల దాహార్తి తీరుస్తుంది. ఈ ప్రాంత రైతన్నలు, బాటసారులు, ప్రజల అవసరార్థం ఇక్కడ ఇంకొక మంచినీటి పంపు వేస్తే బాగుంటుందని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సందాని అకాలమరణం బాధాకరం

### - కదిరి బాబురావు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన మాచర్ల సందాని అకాలమ రణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. సందాని సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. ఎక్కడా కనిపించిన బాబన్న అంటూ నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడేవాడిని గుర్తు చేసుకున్నారు. టీడీపీలో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని పేర్కొన్నారు. సందాని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లల కు మెరుగైన విద్యా బోధనను అందించాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి గన్నవరపు విజయలక్ష్మి అన్నారు.సోమవారం కొల్లూరు బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యం లో అంగన్వాడీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

# ముమ్మర ప్రచారంలో కొర్రపాటి, తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆదివారం పొన్నూరు నియోజ కవర్గం పెదకాకాని మండలం టిడిపి కార్యాలయంలో జరిగిన పట్టబద్రుల ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్, యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువీధుల శంకర్ ప్రసాద్, పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 27 న జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్ర సాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పట్టభద్రుల ఓటర్ల ను కోరారు. నిరంతరం అందు బాటులో ఉంటూ అభివృద్ధిని కాంక్షించే మహోన్నత వ్యక్తి మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని పొన్నూరు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశానుసారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల టిడిపి నేతలు కోలాటపు మాణిక్యరావు, తెలుగు యువత నాయకులు దాసరి నరసింహ,గంజి రవితేజ,పంబా నూతన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ :ఉమ్మడి గుంటూరు -కృష్ణ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆలపాటి రాజా ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క కూటమి కార్యకర్త పైన ఉందని ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ పల్లం సరో జిని విస్తృత ప్రచారం చేశారు.మూడు పర్యా యాలు శాసన సభ్యులుగా, ఒకసారి మంత్రిగా, సీనియర్ నాయకు లు ,విద్యావంతులైన ఆలపాటి రాజాని, శాసన మండలికి పంపి ంచి ,కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబా బు కి బహుమతిగా ఇవ్వాలని పల్లం సరోజినీ కోరా రు. గతం లో వైసీపీ దుర్మార్గం పాలనలో మనం ఎలాంటి పరిపాలన చూ సాము అనేది ప్రతి ఒక్కరికి తెలుసు అని, అభివృద్ధి చేసే వ్యక్తులకు ఇలా గెలుపు అనే ఆయుధాన్ని ఇవ్వాలని, రాజ ధాని నిర్మాణం, పరిశ్రమలు రాబట్టటంలో ప్రభుత్వ కృషి, మన బిడ్డలకు మన ప్రాంతంలోనే ఉద్యోగ అవకా శాలు కల్పి ంచాలని కసి,పట్టుదల కూటమి ప్రభు త్వానికి ఉందని, మెగా డీఎస్సీ,కానిస్టేబుల్‌ల పోస్టుల భర్తీ, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ ఇచ్చిన హామీలు ఒక్కొక్క టిగా అమలు చేయ డం, ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, కేంద్ర సహకా రంతో ప్రతి ఒక్క హామీ అమలు చేయడం జరుగు తుందని, కూటమి అభ్యర్థైన ఆలపాటి రాజాని, అందరం ఐక్యంగా కలి సి పని చేసి భారీ మెజార్టీతో గెలిపిద్దామని బాపట్ల టిడిపి పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని పిలుపునిచ్చారు.

# విపత్తు బాలల సంరక్షణ పై దృష్టి సాధించండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యావరణ విపత్తు సమయంలో బాలల రక్షణ, సంరక్షణపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పర్యావరణ విపత్తు సమయాలలో బాలల సంరక్షణ గురించి తీసుకోవలసిన చర్యలపై స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. బాలలు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించడం కొరకు అనేక చట్టాలు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. చట్టాల అమలులో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదని సూచించారు. 18 సంవత్సరాలలోపు బాలలు సంరక్షణకు ప్రాథమికంగా తీసుకోవలసిన అంశాలపై అవగాహన, శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అధికారులు అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో చట్టాలను సమర్ధంగా అమలు చేయవచ్చ న్నారు. విపత్తుల సమయంలో బాల బాలికలు, మహిళల ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఐ సి పి ఎస్ దేనన్నారు. బాలలు మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా అవగాహన కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే విపత్తు సమయాలలో మహిళలను సంరక్షించడం మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవలసిన అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఐ సి పి ఎస్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఐ సి పి ఎస్ డి సి పి ఓ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఆర్గనైజర్లతో పర్యవేక్షకుల సమీక్ష



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవే క్షకులుగా,వేమూరు నియోజకవర్గానికి నియమించబడిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ భట్టిప్రోలు గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ప్రచార కార్యక్రమాల గురించి, ఓటర్లు స్పందిస్తున్న తీరుతెన్నుల గురించి సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసికట్టుగా అలపాటి రాజేంద్రప్ర సాద్ గారి గెలుపున కు కృషి చేయాలని తెలిపారు.భట్టిప్రోలు గ్రామంలో అత్యధిక మెజారిటీ తీసుకురావడానికి కార్య కర్తలు, నాయకులు బాగా కృషి చేస్తున్నారని అభినందిం చడం జరిగింది.ఈసమీక్ష సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, భట్టిప్రోలు సాగు నీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీని వాసరావు,నాయకులు పానుగుపాటి పున్నారావు,సువ్వా బాబురావు,లంక మురళీకృష్ణ,కొలుసు పోతురాజు,డొక్కు వెంకటేశ్వరరావు,ఆదిన బసవపునయ్య,వేల్పూరి వెంకట రావు,సయ్యద్ ఇస్మాయిల్,కౌతరపు శివ నాగేశ్వరరా వు,ఆ లేటి శ్రీనివాసరావు,కె వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగా భవాని అమ్మవారి హుండీ లెక్కింపు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ సోమవరప్పడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి దేవస్థానంలో హుండీ సోమవారం ఉదయం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి.అనంత సత్యనారాయణ సమక్షంలో హుండీలు తెరవగా 166 రోజులకు గాను మొత్తం రూ.5,81,569లు ఆదాయం వచ్చినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.గురుబ్రహ్మం, ఆర్‌ఏ ప్రసాద్ సేవా సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో పీఎం కిసాన్ సన్మాన్ నిధి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దేశాయిపేట-2 రైతు సేవ కేంద్రం నందు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 19వ విడత డబ్బులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా నిధులు విడుదల చేయడం జరిగింది. మండలంలోని మొత్తం 1898 మంది రైతులకు 3796000 రూపాయలు రైతు ల అకౌంట్ నందు జమ చేయడం జరిగి ంది. ఈ కార్యక్రమాన్ని రైతు సేవ కేంద్రం నందు టీవీలో రైతులు వీక్షించ డం జరిగింది. అలాగే ఫార్మర్ రిజిస్ట్రీలో 1898కి మంది రైతులకు గానూ 1400 రైతులను నమోదు చేయ డం జరిగింది. ఈకార్యక్రమంలో మండ ల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, నీటి సంఘం అధ్యక్షులు సజ్జ వెంకటేశ్వర్లు, గ్రామ వ్య వసాయ సహాయకులు కావ్య, మనీ షా, కుసుమ కుమారి, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు కింద పడి యువకుడి మృతి



వేటపాలెం, మేజర్ న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో షేక్ కరీముల్లా(24’ ఏళ్ళ యువకుడు ప్రమా దవశాత్తు రైలు కింద పడి మృతి చెం దాడు. జిపిఆర్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌గా శ్రీనివాసులు బాధ్యతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచా యతీ నూతన కమిషనర్‌గా ఐ.శ్రీని వాసులు సోమవారం బాధ్యతలు స్వీక రించారు. గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సోదరు డు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి సన్మానించారు.

## 27న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీడాప్ సం యుక్త ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీఖున కనిగిరి గవర్నమెంట్ డిగ్రీ కళా శాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జె.రవి తేజ యాదవ్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్, సింధుజ మైక్రో క్రెడిట్ లిమిటెడ్, పేటీఎం తదితర కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. కనిగిరి నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలో ని 19 సంవత్సరముల నుంచి 30 సంవ త్సరములు మధ్యగల ఇంటర్మీడియట్ మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఆర్.బెనర్జీ బాబు (స్కిల్ హబ్ కోఆర్డినేటర్) 8008822821 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# బడ్జెట్లోలో వ్యవసాయ రంగానికి మూడు శాతం నిధులు కేటాయించడం దుర్మార్గం

## మిర్చికి రూ. 20 వేలు మద్దతు ధర ఇవ్వాలి - మీడియాతో ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలోని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని తీసుకువచ్చిందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమవారం ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెబుతూ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు రాతపూర్వకంగా ఇచ్చిన హామీని మరిచి, వ్యవసాయ రంగాన్ని, రైతన్న కుదెలు చేసే కొత్త వ్యవసాయ మార్కెటింగ్ చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే రైతాంగం డిమాండ్ చేస్తున్న డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సిటుం 50 ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వటంతో పాటుగా, చట్టబద్ధత చేస్తామన్న హామీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది అన్నారు. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి, ఆయా రాష్ట్రాల అసెంబ్లీలలో పంటల మద్దతు ధరపై తీర్మానాలు చేసేలా ఒత్తిడి పెంచుతున్నామన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచారు అన్నారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువులు పురుగు మందులు, విత్తనాలు, డీజిల్, పెట్రోల్ ధరలు గణనీయంగా పెరిగి పంట ఉత్పత్తి పెట్టుబడి రెట్టింపు అయ్యిందే తప్ప, రైతాంగానికి ఎక్కడ ఆదాయం రెట్టింపైన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, రైతు సంఘం నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేస్‌లో నావిగేటింగ్ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ ఇన్ బిల్డింగ్ రోబోస్టు సిస్టమ్స్‌అనే అంశంపై అవగాహన సదస్సు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నావిగేటింగ్ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ బిల్డింగ్ రోబోస్టు సిస్టమ్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా కళాశాల పూర్వ విద్యార్థి నవీన్ నందం వ్యవహరించారు. నవీన్ ప్రస్తుతం డిలైట్ కంపెనీ నందు సీనియర్ టెస్ట్ ఇంజనీరుగా బాధితులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యను అభ్యసించే సమయాన్ని పూర్తి ప్రణాళికలతో రూపొందించుకొని సక్రమమైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని అదేవిధంగా ఏ రంగంలోనైనా రాణించటానికి అవసరమైన నైపుణ్యాలని నేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ సివి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అక్కేష్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. గిరిబాబు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బాగాధిపతి, డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఈవెంట్ కోఆర్డినేటర్ ఏ. మౌనిక, అభిషిత్ వివిధ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన మలేరియా అధికారి మధుసూదన్‌రావు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం మద్దిపాడులోని పి.హెచ్.సిని జిల్లా మలేరియా శాఖ అధికారి మధుసూదన్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్ టెక్నీషియన్‌తో మాట్లాడుతూ నూతన సంవత్సరం నుండి కొత్త చార్టులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మలేరియా జ్వరాలకు చేస్తున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలోనే రికార్డులు పరిశీలించారు. పిహెచ్‌సికి వచ్చే ఓపిలో 15 శాతం రోగులకు మలేరియా పరీక్ష కూడా నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు తెలిపారు. డెంగ్యూ కేసులు ఏమైనా ఉన్నాయా అంటూ విచారించారు. కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ వినీల చౌదరి, డాక్టర్ శిరీష, సబ్ యూనిట్ ఆఫీసర్ పి. శ్రీనివాసరావు, వెంకారెడ్డి, సిహెచ్‌ఓ రజిత కుమారి, సూపర్వైజర్ బాలకోటయ్య,వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలపై చర్చించిన గునుపూడి



పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శ్రీ పార్వతీ సమేత నిర్మామేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగు కార్యక్రమాలపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ నివాసంలో సోమవారం శివాలయం నూతన చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, టిడిపి ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమిశెట్టి చిరంజీవి, స్వామి రాజా, దివ్వేల మురళి, వేమా కృష్ణమూర్తి లు పాల్గొని చర్చించారు. అలాగే స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం పక్కన కీర్తిశేషులు గునుపూడి చెంచయ్య 1977లో ఏర్పాటు చేసిన సత్రం ఆధునీకరణ పనులను గునుపూడి భాస్కర్, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సామి పద్మావతి, బొగ్గవరపు సుబ్బారావు, స్వామి రాజా, కాకుమాని రాఘవరావు లు పరిశీలించారు.

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం, రామతీర్థములకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### ఆర్టీసీ డిఎం ఎం శంకర్



పొదిలి,మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పొదిలి ఆర్టీసీ డిపో నుండి శ్రీశైలం, రామతీర్థం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఆర్టీసీ డిఎం ఎం శంకర్ తెలిపారు. సోమవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదిలి, దర్శి ,వినుకొండ మండలాల ప్రజల సౌకర్యార్థం శ్రీశైలం కు 15 నుండి 20 ప్రత్యేక బస్సులు, పొదిలి ఒంగోలు నుండి రామతీర్థం పుణ్యక్షేత్రానికి 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం శంకర్ రావు కోరారు.

# పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్



**మొదటి పేజీ తరువాయి** నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని జిల్లాలో 36 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నామని అన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 19,219 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. మొదటి రోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష, రెండో రోజు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి విద్యార్థిని ఉదయం 8:30కు పరీక్షా కేంద్రంలో ప్రవేశానికి అవకాశం కల్పించాలన్నారు. 9 గంటల తర్వాత ఎవరిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించవద్దని, పరీక్షా కేంద్రం చుట్టుపక్కల మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధిస్తారని వెల్లడించారు.

పరీక్షలు సీసీ కెమెరా పర్యవేక్షణలో జరగాలన్నారు. ప్రతి పరీక్ష హాల్లో సీసీ కెమెరా ఉన్నాయో లేదో ముందుగా చూసుకోవాల న్నారు. ఓఎంఆర్ షీట్‌పై విద్యార్థి హాల్ టిక్కెట్ నెంబరు వేసిన తర్వాత వారి నుండి హాల్ టికెట్‌ను ఇన్విజిలేటర్ తీసుకోవాలన్నారు. విద్యార్థి జవాబుపత్రం ఇచ్చిన తర్వాత మాత్రమే హాల్ టికెట్ ను తిరిగి ఇవ్వాలన్నారు. అధికారులు ఎవరైనా పరీక్షా కేంద్రానికి వచ్చిన యెడల వారి వివరాలను విజిటర్స్ రిజిస్టర్‌లో నమోదు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ విద్యాధికారి ఎర్రయ్య, సర్వశిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కోదండరాం, జిల్లా పరీక్షా కమిటీ మెంబర్ సిహెచ్ సతీష్‌బాబు, బిఎఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషకుమారి, చీరాల ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## పి-4 సర్వేను వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి** చురుకుగా పని చేయాలని ఆమె దిశా నిర్దేశం చేసారు. అదేవిధంగా పెన్షన్‌ల పంపిణీ సమయంలో నగదు విషయంలో జాగ్రత్తగా ఉండాలని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. లబ్ధిదారులతో నిర్లక్ష్యంగా ప్రవర్తించినా సహించబోనని స్పష్ట చేశారు. ఎంఎస్‌ఎంఈ సర్వే మార్చి 15 నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఫారం పాండ్స్ తవ్వకాలపై మరింత దృష్టి పెట్టాలని కలెక్టరు అన్నారు. లేబర్ మొబిలైజేషన్ పైనా, సగటు వేతనం పెంపు పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేసారు. గ్రామాలలో పారిశుధ్యాని అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ల నిర్వహణ, తాగు నీటి ఫ్లోరినేషన్ విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, డిపిఓ వెంకట నాయుడు, జెడ్పీ సిఈవో చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, సిపివో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫలించిన గొట్టిపాటి లక్ష్మి కృషి

**మొదటి పేజీ తరువాయి** ఎన్.ఎస్.పి అగ్రహారం టు బోధనంపాడు, దొనకొండ మండలంలో రుద్రసముద్రం టు పోలేపల్లి, దొనకొండ - రాయవరం ఆర్‌అండ్‌బి రోడ్ టు కట్టకిందపల్లి వయా మల్లంపేట, దర్శి మండలంలో చందలూరు టు అబ్బాయిపాలెం, ఈ ఎనిమిది రహదారులకు దాదాపు రూ.35 కోట్లు అవసరం అవుతాయని తెలియజేయడం జరిగింద న్నారు. వీటిని కూడా పూర్తి చేసుకునేందుకు నివేదికల రూపొందించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందడం దర్శి అభివృద్ధికి ఒక ముందడు అని తెలియజేశారు.

# నాగశేష వాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు నాలుగవ రోజు ఆదివారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించిన నాగశేషవాహనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఉభయదాతలు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన నన్నపాని గాంధి, వెంకట దుర్గాభవాని దంపతులు కుమారుడు హర్షవర్ధన్ కుమార్తె నవిష్మ, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉభయదాతలను దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహాబాబు, ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామోత్సవం మేళతాళాలు బాణసంచా పేలుళ్ళమధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో ఒంగోలుకు చెందిన చందు అకాడమీ బృందం చిన్నారుల నృత్యం విశేషంగా పలువురిని ఆకర్షించింది. అదేవిధంగా ఐదవరోజు సోమవారం ఉదయం ఉభయదాతలచే దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు గణపతిపూజ, విశేష హోమ పూజలు నిర్వహించి లఘుపూర్ణాహుతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ నరసింహాబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కె.చినఆదినారాయణ, ఉభయదాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



# భూ ఆక్రమణదారులపై కేసు నమోదు చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మునిసిపాలిటీ పరిధిలో ఆక్రమణలపై సమగ్ర సర్వేజరిపి అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డికి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పీసీ కేశవరావు సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే నెం.538, 540 లలో పెద్ద చెరువు అలుగు వాగును ఆక్రమించి బేస్ మట్టం నిర్మిస్తున్నారని ఆర్డీవోకు తెలిపారు. షేక్ నల్ల గౌస్ సర్వే నెం.493/బిలో 2-94 సెంట్లలో అలుగువాగుకు పిల్లర్లు వేసి చెరువు అలుగు వాగు ఆక్రమించారన్నారు. శంఖవరం రెవిన్యూ సర్వే నెం.419లో వాగును ఆక్రమించి మునిసిపాలిటీ అనుమతి లేకుండా వెంచర్ వేయడం జరిగిందన్నారు. కనిగిరి చెరువు వద్ద సాధన రెస్టారెంట్ వారు వాగును ఆక్రమించి ప్లాట్లు పెట్టడం జరిగిందన్నారు. అలుగు వాగు నీరు వెళ్ళుటకు అవకాశం లేక 2 నెలల క్రితం కురిసిన తుఫానుకు కాలనీలోనికివరద నీరు వచ్చిందన్నారు. సర్వే నెం.488లో య. 6-78 సెంట్లు గల కుంటను ఆక్రమించి చదును చేసి ప్లాట్లు పెట్టుటకు సిద్ధమౌతున్నారన్నారు. వెన్నెల అపార్ట్మెంట్ వెనుక పెద్ద చెరువు పలుగు వాగు ఆక్రమించి వంతెన నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. శంఖవరం రెవిన్యూ సర్వే నెం. 191, 192, 193 లలో హైకోర్టులో స్టేటస్ కో వున్నప్పటికీ భూమిలో విద్యుత్ అధికారులు స్థంబాలు లైను వేయ డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాస ంఘాల ఐక్యవేదిక నాయకులు ఎస్‌కే బషీర, ఆర్.ఏడు కొండలు, నరేంద్ర, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల మల్లన్న తలపాగా గ్రామోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: 'మహా శివరాత్రి' పండుగ సందర్భంగా వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేటలోని కొత్త నగర్‌కు చెందిన సాదు శ్రీనివాసరావు శ్రీశైల మల్లన్న తలపాగా వస్త్రము తయారు చేయడం జరిగినది. 41 రోజులు శివ స్వామి మాల ధరించి నియమ నిష్టలతో 360 మీటర్లు తలపాగా వస్త్రము తయారు చేయడం జరిగింది. దానిలో భాగంగా సోమవారం గ్రామ సేనాధిపతులు దేవాంగ సంక్షేమ సంఘం మరియు గ్రామ ప్రజలు సహకారంతో తలపాగా గ్రామ కార్యక్రమం జరిగింది. ముందుగా సాదు శ్రీనివాస రావు ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా శ్రీ రామలింగేశ్వర దేవస్థానమునకు తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు అనంతరం గ్రామ ఉత్సవం జరిగిన తదుపరి గ్రామ శివాలయంలో తలపాగా ఉంచి 25 వ తేదీ మంగళవారం ఉదయం శ్రీశైలం కు తీసుకొని వెళ్ళటం జరుగుతుందని 26వ తేదీ మహా శివరాత్రి పండుగ పర్వదినం రోజున ఆలయ సంప్రదాయాల ప్రకారం దేవాంగపురికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు శ్రీశైల మల్లన్న ఆలయ శిఖరమునకు అలంకరణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్య స్వామి, చేనేత విభాగం అధ్యక్షులు పిచ్చుక శ్యామ్, బల్ల వెంకటేశ్వరరావు, లింగమూర్తి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు బండ్ల తిరుమలాదేవి, రాష్ట్ర అధికార ప్రతినిధి యారాసు అరుణ్ బాబు, బాపట్ల జిల్లా అధ్యక్షులు కుర్మా రాహుల్, బండ్ల బాబు, పృథ్వి ఆదిశేషు, పిచ్చుక భార్గవ్ చల్లా విజయ్, భూసం శ్రీనివాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పింజల శ్రీనివాసరావు, బండ్ల సురేంద్ర బాబు, మోహనరావు దంతం శ్రీను, గ్రామ సేనాధిపతులు, దేవన వెంకటేశ్వర్లు, బులసల రామలింగేశ్వరరావు, మహిళా ప్రతినిధులు ఎర్ర శివనాగమల్లేశ్వరి, పింజల ప్రసన్న లక్ష్మి, పనుజుల శిరీష పాల్గొన్నారు.



# లేఅవుట్లకు ఉడా అనుమతి తప్పనిసరి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో 468 సర్వే నంబర్లు అనాధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసినట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు శశిభూషణ్ జాయింట్ కలెక్టర్ సోమవారం ఫిర్యాదు చేశారు. ఉడా కార్యాలయం నుంచి అక్రమంగా లేఅవుట్లు ఎటువంటి ఉడ అనుమతి లేవని ఫిర్యాదులు వచ్చినాయని ఈఓఆర్డి సమాచారం అందింది. దీంతో కే.బిట్రగుంట గ్రామ సచివాలయంలో అక్రమంగా లేఔట్ చేపట్టిన నిర్వాహకులను పిలిపించి ఉడా అనుమతి లేకుండా లేఔట్‌లో వద్ద హద్దురాయిలు వేసినారని కావున వాటిని తొలగించాలని ఆయన వారిని సంప్రదించారు. దీంతో నిర్వాహకులు మేము ఆ పని మీదే ఉన్నామనీ ఉడ అనుమతికి పూర్తి అథార్టీతో వెళ్తున్నామని వాళ్లు సమాధానం ఇచ్చారు. అక్కడ పని అయిపోయిన వెంటనే మీకు అథారిటీ వాట్సాప్‌లో అందజేస్తామని అధికారులకు మొరపెట్టుకున్నారు. ఒకవేళ అనుమతి ఇవ్వకపోతే మంగళవారం అక్రమంగా చేపట్టిన లేఔట్లకు హద్దులాలను తొలగించేందుకు రెవెన్యూతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసి వారి సమక్షంలో హద్దులను తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.



# టిడిపి గూటికి 100 కుటుంబాలు చేరిక

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం పెద్ద ఎత్తున పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వేటపాలెం మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలోకి రావటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య 100 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసేవకు అన్ని వేళలా కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల మద్దతుతో పార్టీలో మరింత నూతన ఉత్సాహం రావటంతో బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. అందరు సమిష్టిగా పార్టీ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా కలిసి పని చేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉద్యాన పంటల సాగు పెంచుదాం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం బాపట్ల జిల్లాలో పెంచడానికి సచివాలయాల స్థాయిలో సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉద్యాన పంటల సాగుపై అనుబంధ శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రధానంగా మిర్చి, పసుపు, అరటి కూరగాయలు, బొప్పాయి పంటలు సాగుతున్నాయన్నారు. ఇప్పటికే 50,965 ఎకరాలలో సుమారు 45 వేల మంది రైతులు ఉద్యాన పంటలను సాగు చేస్తున్నట్లు వివరించారు. తీర ప్రాంతాలలో పూల మొక్కలు విస్తారంగా సాగు అవుతున్నాయన్నారు. ప్రస్తుతం 15 రకాల పంటలు సాగు చేస్తుండగా వాటి సంఖ్య మరింత పెరగాలన్నారు. ఉద్యాన పంటలు ఎన్ని ఎకరాలలో సాగుతుంది, సొంత భూమి ఉన్న రైతుల సంఖ్య, కౌలు రైతుల సంఖ్య, భూమి వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సచివాలయాల స్థాయిలో 4.50 లక్షల కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు.సమగ్ర సమాచారం కొరకు క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే చేయాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేస్తున్న వారిని గుర్తించి, వారికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునేలా రైతులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పంట దిగుబడి రాగానే వారి ఉత్పత్తులను విక్రయించుకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. మార్కెటింగ్ శాఖ, సహకార శాఖ, డి ఆర్ డి ఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. హోల్ సేల్ వ్యాపారికి రైతులను అనుసంధానించడం, ఆన్ లైన్ వ్యాపారాలపై శిక్షణ ఇప్పించాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులందరినీ రైతు ఉత్పత్తి సంఘాలలోకి సభ్యులుగా చేర్పాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు సాగు చేసే ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రైతులను గుర్తించి వారికి మెలకువలను నేర్పాలన్నారు. సంస్థాగత నిర్మాణం కొరకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. డ్వామా శాఖ అధికారులు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటల సాగు పెంచాలన్నారు. ఉన్నతి పథకాన్ని వారికి వర్తింప చేయాలన్నారు. పంటల సాగులో ప్రోత్సాహానికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలన్నిటిని వారికి వర్తింపచేయాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ ఏడి జె జెన్సమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు అరెస్ట్





- 88 కిలోలు రాగి తీగ స్వాధీనం
- దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ఎస్ఐలను అభినందించిన ఎస్పీ
- వివరాలను వెల్లడించిన డిఎస్పి

దర్శి, మేజర్‌న్యూస్: ట్రాన్స్ ఫార్మర్ దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్శి డి.ఎస్.పి కార్యాలయంలో సోమవారం డి.ఎస్.పి లక్ష్మి నారాయణ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ముండ్లమూరు మండలంలోని సింగన్న పాలెంకు చెందిన దేవరకొండ శేష రావు, పేర్న మిట్టకు చెందిన పొన్నూరు వేణుగోపాల్, ఒంగోలులోని చైతన్య నగర్‌కు చెందిన ఇట్టా దుర్గా ప్రసాద్, తర్లుపాడు మండలంలోని మీర్జా పేటకు చెందిన గరికపాటి ఆంజనేయులు, పొదిలిలోని చిన్న చెరువుకు చెందిన ఇట్ల శ్రీకాంత్, మీర్జా పేటకు చెందిన నాలి అల్లురయ్య ముఠాగా ఏర్పడి ట్రాన్స్ ఫార్మర్‌లను పగుల గొట్టి అందులోని రాగి తీగను అమ్ముకొని జల్సాలు చేసేవారు. దేవరకొండ శేష రావుపై ఒంగోలు తాలూకా, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం కేసులు ఉన్నాయి. శేషరావు కూలీ పనులు చేసుకుంటూ గత కొంత కాలం పాటు ఇంటి దగ్గరనే ఉంటున్నాడు. ఆరోగ్యం సరిగా లేక కూలీ పనులకు పోలేక, ఇళ్ళు గడవటం కష్టంగా ఉండటంతో గతంలో దొంగతనాలు చేసి రాగి తీగను అమ్ముకున్న పాత ఇనుప కొట్టు యజమాని పొగట్టు నాంచారయ్య కలవగా నీవు కొంత మందితో ముఠాగా ఏర్పడి రాగి తీగను తెచ్చి ఇస్తే డబ్బులు ఇస్తానని చెప్పటంతో మిగిలిన ముద్దాయిలను కలుపుకొని టీంగా ఏర్పడి రైతుల పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్‌లు పగల గొట్టి రాగి తీగను తీసుకొని వెళ్లి అమ్మేవాళ్ళు. ఈ విధంగా ప్రకాశం జిల్లాలోని తర్లపాడు, తాళ్లూరు, కొనకన మిట్ల, దర్శి, పెద్దరా విడు, ముండ్లమూరు బాపట్ల జిల్లాలోని అద్దంకి, కొరిశపాడు, బల్లికురవ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 23 నేరాలు చేసి 72 ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి 588 కేజీలు రాగి తీగను అమ్ముకున్నారు. నిందితులని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 88 కేజీలు రాగి తీగ, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి లక్ష్మి నారాయణ తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సిఐ వై.రామారావు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ఎస్ఐలు యం.మురళి, వై.నాగరాజు, మల్లిఖార్జునలను ఎస్పీ ఆర్.దామోదర్ అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

# కోరిన కోర్కెలు తీర్చే శ్రీ నిర్మమహేశ్వరస్వామి

## 26న మహాశివరాత్రి జాగారం - 27న వేడుకగా రథోత్సవం

## విద్యుత్ దీపాల వెలుగులో దేదీప్యమానంగా ఆలయం





పొదిలి, మేజర్ న్యూస్: పృధులాపురిలో కొలువైన శ్రీనిర్మమహేశ్వర స్వామి భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్నారు. నమ్మి కొలిచిన వారికి కోరికలు నెరవేర్చే దైవంగా ఈ ప్రాంత భక్తులకు స్వామి వారిని కొలుస్తుంటారు.పంచ కోవెల ఆలయంగా పిలుచుకునే ఈ దేవాలయానికి సంబందించి ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. చారిత్ర క ప్రాదాన్యం కలిగిన ఈ దేవాలయానికి సంబందించి మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజున వేలాది భక్తుల శివనామ స్మరణ మధ్య రథోత్సవం కన్నుల పండువలా జరుగుతుంది. వేలాది మంది భక్తులు హాజరై రథాన్ని లాగుతూ స్వామి వారిని వేడుకుంటారు. ప్రత్యేకించి మహిళలు రథాన్ని లాగి వారి కోర్కెలు స్వామి వారికి చెప్పుకుంటారని చెబుతుంటారు ఈ ప్రాంత మహిళలు.

**ఆలయ చరిత్ర**

1515కు ముందే ఆలయం నిర్మించారని ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తుంది. ఆలయానికి తూర్పు బాగాన మండవంలో శనగల బసవన్నగా కొలిచే నందీశ్వరుని విగ్రహం భక్తులకు కనిపిస్తుంది. ఈనంది. చేత శనగలు తినిపించటం మూలంగా శనగల బసవన్నగా పేరు కూడా ప్రాచుర్యంలో ఉంది.కృష్ణ దేవరాయల ప్రతినిధిగా చెప్పుకునే యల్లంరాజు పెద కొండమరాజు దేవాలయానికి దక్షిణంగా నిమ్మవ్వ గుడిని నిర్మించినట్లుగా చెబుతుంటారు. భీమేశ్వర స్వామికి, కైలాస నాధ స్వామికి కలిపి గుడులు కట్టిం చటం ద్వారా పేరు పొందారని ఈ దేవాలయంలోని చారిత్రక కట్టడాల ద్వారా తెలుస్తుంది. దేవరాయలు దొండ్లేరుతో పాటు మైలవరం, పోలవరం, తిప్పదేవిపల్లి, ఉదయ గిరి తాలూకాలోని రెండు అగ్రహారాలను ఇచ్చి సత్కరించినట్లుగా శానసనాల ద్వారా తెలుస్తుంది.

**నూతన రధ నిర్మాణ దాత శామంతపూడి**

గత కొన్ని సంవత్సరాల క్రితం రథం పూర్తిగా శిధి లావస్థకు చేరింది. ఈ దశలో రథోత్సవం చేయాలంటే నిర్వాహకులకు, భక్తులకు ఎన్నో సమస్యలు ఎదుర్కొ న్నారు. ఈ పరిస్థితని గమనించిన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శామంతపూడి నాగేశ్వరరావు నూతన రథం









నిర్మాణం కోసం లక్షలాది రూపాయలు హెచ్చించారు. భార్య లలితకుమారి, కుమారుడు మణికంఠ పేరున తన సొంత నిధులను ఉపయోగించి నూతన సాంకేతిక పద్దతులతో సులభంగా ముందుకు నడిచే రథాన్ని తయారు చేయించారు. మరుసటి రోజున ఆలయ కమిటీ మాజీ చైర్మన్, రథ నిర్మాణ దాత శామంతపూడి నాగేశ్వరరావు దంపతుల పర్యవేక్షణలో రథోత్సవం కన్నుల పండువలా జరుగుతుంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో భక్తులు వేలాదిగా రథోత్సవంలో పాల్గొం టారు. రధోత్సవం ఆధ్యంతం నాగేశ్వరరావు రథంపై నుంచి భక్తులకు సూచనలు చేస్తూ వైభవంగా రథోత్సవం జరిగేలా చేస్తారు. దర్శి రోడ్డులో రథోత్సవం నిర్వహించే సమయంలో ప్రత్యే కించి మహిళలు రథాన్ని గి వారి భక్తిని చాటుకుంటారు.

**పూర్తి స్థాయిలో సౌకర్యాలు...**

మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారిని దర్శించుకునే భక్తులకు, రథోత్సవం రోజున రథాన్ని లాగే భక్తులకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఈవో నర్రా నారాయణరెడ్డి, సిఐ శ్రీనివాసరావులు, స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య లు తెలిపారు.

**26, 27 తేదీల్లో జుగారం, రథోత్సవం**

ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు వస్తుంటారని ఆలయ ఇఓ నర్రా నారాయణరెడ్డి,, సిఐ టి.వెంకటేశ్వర్లు, ఆలయ సేవకులు ఒగ్గు వెంకట రామయ్యలు తెలిపారు. భక్తులు రథోత్సవం రోజన ఇబ్బం దులు పడకుండా ఎక్కడికక్కడ సౌకర్యాలను ఏర్పాటు చేయటంతో పాటు, శాంతి భద్రతలకు ఇబ్బందులు. లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదే



కొత్తపట్నం, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాం తాల్లో బాల్యవివాహాలు అరికట్టాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తల పైనే ఉందని లీగల్ ప్యానెల్ అడ్వకేట్స్ ఈశ్వ రయ్య అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా లీగల్ సెల్ అథారిటీ పానెల్ అడ్వకేట్ ఎన్ ఈశ్వర్, ఆంజనేయులు విద్యార్థులకు అంగన్వాడి వర్కర్స్‌కు మంచి సందేశం ఇవ్వడం జరిగింది. బాల్య వివాహాలు జరిగితే పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారు. శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడతారని తెలియ చేశారు. ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీదేవి, ఎంఈఓ 2, పద్మావతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# బాధ్యతగా పని చేయండి

## 'మీ కోసం'లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో గ్రీవెన్సు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాల న్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరిం చాల్సి ఉంటుందన్నారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశిం చిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితి ల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారు లకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, పార్థసారధి జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ డిజిటల్ కరెన్సీ

### ఎస్వీ కళాశాల వీడ్కోల సభలో సిఐ బీమానాయక్



పామూరు, మేజర్‌న్యూస్: రాబోయే రోజుల్లో భవిష్యత్ డిజిటల్ కరెన్సీ రాబోతుందని ముందస్తుగా పొదుపుతోనే బంగారు భవిష్యత్‌కు నాంది పలకాలని సీఐ ఎం.బీమా నాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ డే వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ యం.భీమా నాయక్ మాట్లాడుతూ ఇంటి నుంచి బయటికి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వి కళాశాల డైరెక్టర్ వై.నవీన్ చౌదరి, ప్రిన్సిపాల్ మీసాల వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్రీనివాసులు, ముదిరాజ్, ప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక దందాపై జనసేన కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గత కొంతకాలం నుంచి మండల పరిధిలోని కొలచనకోట గ్రామ పరిధిలో ఏటి పోరంబోకు సర్వే నెంబర్ 231 నందుగల ఎస్టి సామాజిక వర్గం వారి భూములు, 133కెవి, 33కెవి పవర్ లైన్స్, హిందూ, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల స్మశాన వాటికలు, ఇతరరైతుల పంట పొలాలు ఉన్న ప్రాంతంలో అక్రమ ఇసుక దందా మీద గత శనివారం నాడు మద్దిపాడు మండల రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్. విద్యుత్ శాఖ అధికారులకు జనసేన పార్టీ నాయకులు వినతి పత్రము ద్వారా ఫిర్యాదు చేసిన విషయం విదేయతమే. సోమవారం నాడు జనసేన పార్టీ మంగళగిరి కార్యాలయంలో లీగల్ డెస్క్‌లో మద్దిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రహ్మణ్యం సంబంధిత పార్టీ అధికారులను కలిసి సమస్యను వివరించి, వినతి పత్రాన్ని అందజేశారు.



## భైరవకోనలో మహాశివరాత్రి ఏర్పాట్లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని విధాలా వసతులు కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో అమ్మ వారు, స్వామివార్ల దర్శనానికి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు నిర్మాణం, తాగునీటి వసతి,భక్తుల రవాణా వసతులు, జలపాతంవద్ద తొక్కిసలాటలు ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు పరిశీలించి అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో మాట్లాడి ఎటువంటి ఇబ్బందులు సమస్య లు లేకుండా మహాశివరాత్రి విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం దేవస్థానం పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు, మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకు పల్లె వెంకటరెడ్డి, పలువురు అధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌కే ఎస్టీయు మద్దతు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్టీయు కర్లపాలెం మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఎస్టీయు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్టీయు బాపట్ల జిల్లా ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఓ.శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు పి. రామారావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్.బి. సుభాని, జిల్లా కార్యదర్శి బి.నాగరాజు, సీనియర్ నాయకులు ఎమ్. శ్రీనివాసరాజు, ఎ.సంగీతబాబు, కె. బుజ్జి బాబు, ఎమ్. రత్న ప్రమేష్ బాబు, ఆర్. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**- షేక్ బడేనాయబ్ రసూల్, గూడంశెట్టి రవికుమార్**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనా రాయణ స్వామి దేవస్థానం అదేవిధంగా ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన సందర్శనకు వచ్చు భక్తులకు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రపూర్, మహారాష్ట్ర) మండల జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమేశ్వరుని కరుణాకటాక్షం పొంది శ్రీనారాయణస్వామి, శ్రీత్రిముఖదుర్గ భైరవేశ్వర స్వామి ఆశీస్సులతో మహాశివరాత్రి పండుగను విజయవంతంగా ఆనందంగా జరుపుకోవాలని షేక్ బడేనాయబ్ రసూల్, గూడంశెట్టి రవికుమార్ అన్నారు.

## వేసవి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వేసవిలో రహదారి వెంట వెళ్లే వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గుడ్ సమారటిన్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ ఎనిబెర మోషే తెలిపారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని కొండేపల్లి వెళ్లే బ్రిడ్జి వద్ద ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవి దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన గుడ్ సమరిటన్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ ఎనిబెర మోషేను వారు అభినందించారు. ప్రతిరోజు 200 లీటర్ల కూలింగ్ మినరల్ వాటర్‌ను అందుబాటులో ఉంచుతామని మోష వెల్లడించారు. అంతేకాకుండా రహదారి వెంట వెళ్లే చిన్నారులు, వృద్ధులను, హాస్పటల్ కి వెళ్లే వారిని దృష్టిలో ఉంచుకొని ముందు రోజుల్లో మజ్జిగ వంటివి ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ ట్రెజరర్ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్, గుర్రం ఆర్థర్, కౌన్సిలర్లు దూదేకుల కరిముల్లా, ఎం.ఉత్తమ్ కుమార్, దారువేముల హర్షిత బాబీ, చర్చి సభ్యులు టీఎస్ జయపాల్, కె.జాన్ వినయ్ కుమార్, బూదాల పాల్ మనోహర్, పుప్పాల దేవానంద్ రావు, కోలా జాన్ బాబు ప్రసాద్, విజయ్, ఖాజా, నాయబ్ రసూల్, జన్నపోగు విజయ్ కుమార్, జన్నపోగు రాజేంద్ర, తూంపాటి నాగరాజు, ఎనిబెర రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్ ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని, ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే 10వ తరగతి కీలకమని, 10వ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఆ మార్గాన్ని తానే ఎంచుకోవాల్సి ఉంటుందని, ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేయటంజరుగుతుందని, 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ, నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికే సందర్భం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాల ని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: 19వ విడత పియం కిసాన్ నిధిలో భాగంగా దర్శిలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సన్మాన కార్యక్రమంకేవీకే కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవీకే, హెడ్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ 19వ విడత పియం కిసాన్ నిధి ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. అదేవిధంగా ప్రస్తుత పంటలలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలను సాంకేతికపరంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ రావు, దర్శి వ్యవసాయ పరిశోధనా స్థానం హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి, కెవికె శాస్త్రవేత్తలు టి.వెంకటేశ్వర్ రెడ్డి, టీ.మానస, ఎన్.లీలా కృష్ణ, దర్శి ఏడిఏ బాలాజీ నాయక్, ఏవో బాలాజీ నాయక్, దర్శి టెక్నికల్ ఆఫీసర్ రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రా షెల్లి దేవులపల్లి కృష్ణశాస్త్రి



బాపట్ల, మేజర్‌న్యూస్: నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు నా ఇచ్చయే గాక నాకేటి వెరపు అంటూ నాటి సాహితీవేత్తలు ఎంతగా విమర్శించినా విద్వేషించినా ఏ మాత్రం వెరవక భావ కవిత్వ ప్రచారానికి కృషి చేసిన భావ కవితా వైతాళికులు దేవులపల్లి కృష్ణశాస్త్రి అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన దేవులపల్లి కృష్ణశాస్త్రి 45 వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. కృష్ణశాస్త్రి కృష్ణపక్షం, ఊర్వశి, అమృత వీణ వంటి అద్భుతమైన రచనలు చేశారన్నారు. ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణశాస్త్రి గొప్ప సంఘసంస్కర్త అని, వేశ్యా వివాహాలు జరిపించారని అంటరాని తనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మద్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ కళా ప్రపూర్ణ , పద్మభూషణ్, సాహిత్య అకాడమీ అవార్డు లతో దేవులపల్లి సన్మానింపబడ్డారని అన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు దేవులపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# శివస్వాములకు చద్ది అందించిన పెద్ద శ్రీనివాసరెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయంలో శివ స్వాములకు అందిస్తున్న చద్ది కార్యక్రమం 38 వ రోజుకు చేరుకుంది.శివాలయం ప్రధాన అర్చకులు వాసు శర్మ ఆధ్వర్యంలో అట్ల పెద్ద శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు అష్టోత్తర శతనామ పూజలు, అభిషేకాలు ,పంచామృత అభిషేకాలు నిర్వహించారు.శివ స్వాములు భజనలు చేశారు అనంతరం సుమారు 300 మంది స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 25 వరకు శివ స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అట్ల పెద్ద శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు సుబ్రహ్మణ్యం, గవిని కోటేశ్వరరావు, అక్కల సముద్రాలరెడ్డి,డేగల శ్రీనివాసరెడ్డి, యాజలి వెంకటరావు ,సాయి బృందం పాల్గొన్నారు.

# అవయవ దానంపై అవగాహన సదస్సు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కేర్ అండ్ క్యూర్ హోమియో స్టోర్స్ వద్ద అవయవదానంపై అవగాహన సదస్సు జరిగింది. ప్రకాశం అవయవ దాన ప్రోత్సాహ ఐక్యవేదిక, అద్దంకి పట్టణ ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒంగోలు రిమ్స్ హాస్పటల్ జిల్లాఆరోగ్య విస్తరణాధికారి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ మరణించిన తర్వాత అవయవాలు ,శరీరము మట్టి పాలు అయ్యే కంటే మరొకరికి ఇచ్చి మరల జీవించవచ్చని అది వైద్య రంగంలోని మన బిడ్డలకు మంచి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తాముఅవగాహన కల్పించుకొని కుటుంబ సభ్యులకు అవగాహనతో అందరూ కలిసి ముందుకు నడిస్తే ఇది ఎంతో పరోపకారము తో కూడిన సేవా కార్యక్రమము అన్నారు.హోమియోపతి వైద్యులు కావూరి రఘు చందు మాట్లాడుతూ అవయవ దాన, శరీర దాన కార్యక్రమంలో పాల్గొనేందుకు వ్యక్తులతో పాటు వారి భావాలు కుటుంబ సభ్యులకు పంచుకొని నట్లయితే మనం అనుకున్న సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, కాటూరి వెంకట నరసయ్య, పి రాజ్యలక్ష్మి, బోయపాటి రవి, రాచమల్లు శివ ఆంజనేయులు, ఎల్ చంద్రశేఖర్, దేవరపు గంగాధర,పిసిహెచ్ కోటయ్య, కే అనిల్ కుమార్ సూరి, బోడపాటి హనుమంతరావు, ఎం శాంతిప్రియ, మాగంటి శివ నాగేశ్వరరావు, హనుమంతరావు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము నందు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్థానిక తహసీల్దార్ ఎం.ఆంజనేయులు రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వీరసింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి వ్యక్తి ధైర్యాని తెగువను గొప్పతనాన్ని దానగునాన్ని కొనియాడారు. చరిత్రను మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం రాంభూపాల్ రెడ్డి, డాక్టర్ జెవి నారాయణ, కమ్యూనిటీ హెల్త్ అధికారి అభిబ్ ఖాన్, రెడ్డి మల్లారెడ్డి, అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

## భవిత విద్యార్థులకు పరికరాలు అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్: గంధిబొమ్మ సెంటర్ నందు గల భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు అవసరమైన పరికరాలను గాంధీ బొమ్మ సెంటర్లోని లక్ష్మీ సిల్క్స్ బట్టల షాపుకు చెందిన సాయి సునీల్, ఖాజా రమేష్ సోమవారం అందించారు. హైదరాబాద్ కు చెందిన శనగపల్లి అవినాష్(సాఫ్ట్వేర్) సాయిమాధురి పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,స్వీట్లు, పండ్లు,మరియు భోజనాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సత్రంబడి ప్రధానోపాధ్యాయులు ఇట్టా రామారావు, ఫిజియో థెరపిస్ట్ యం. ఇందిరా ప్రియదర్శిని, ఐ.ఈ. ఆర్టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు,పాలపర్తి యోనా, ఆయా లక్ష్మీ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం సాయం



కర్లపాలెం, మేజర్ న్యూస్:శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఒక నిరుపేద వికలాంగురాలుకు 10 కేజీల బియ్యం, ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీరాజు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఒక నిరుపేద కుటుంబానికి మా ఫౌండేషన్ ద్వారా పేదలకు మా వంతు సహాయంగా బియ్యము, నిత్య వసర సరుకులు, దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయుత, అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన రామరాజు, భాగ్యరాజు, పెనుమత్స నరసింహమూర్తి రాజు, కె వీరాంజనేయులు, కృష్ణ కాంత్, మంతెన సుబ్బరాజు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు 108 సిబ్బంది వినతి

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ మీటింగ్ సమావేశ హాల్ నందు 108 ఎంప్లాయిస్ సమస్యలను గూర్చి 26.11.2024వ తేదీన వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర 108 ఎంప్లాయిస్ యూనియన్‌కి జరిగిన ఒప్పందంలో మినిట్స్‌ను అమలు పరచాలని, దాదాపు రెండు నెలల నుండి కాలయాపన చేస్తున్నారని సత్వరమే రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియాకి సోమవారం వినతిని అందజేశారు. అత్యవసర కేసుల విషయంలో గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ను పాటించాలి, మండలానికి ఒక అంబులెన్స్ను ఏర్పాటు చేసిన క్రమంలో 2020 జూలై ఫస్ట్ నుండి వచ్చిన ఏఈ ఎంఎస్ సర్వీసు ఉద్యోగులను ఐదు సంవత్సరాల పూర్తి కాలపరిమితిని దృష్టిలోకి తీసుకొని గ్రాట్యూటీ వచ్చేలాగా చూడాలి, 3.5 సంవత్సరాలలోపు ఐదు సంవత్సరాల పైబడి 10 సంవత్సరాల లోపు 10 సంవత్సరాల పైబడి సర్వీసు పూర్తి చేసిన వారికి 15 సంవత్సరాల పైబడి చేసిన వారికి నాలుగవ స్లాబును ఆర్.ఎఫ్.పిలో అమలుపరచాలి. 5, 10, 15 సంవత్సరాలు పూర్తిచేసిన ప్రతి ఒక్కరికి స్లాబ్‌అప్ గ్రీడేషన్ జరగాలని వినతిపత్రంను కలెక్టర్‌కు అందచేశారు.

## పవన్‌కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని ప్రత్యేక పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ చీరాల గర్ల్స్‌హైస్కూల్ వద్దగల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి మందిరంలో జనసేన పార్టీ జిల్లా వీర మహిళ కారంపూడి పద్మిని, వీరమహిళలు, జనసైనికులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకునే మంచి వ్యక్తి అని అన్నారు. ప్రజల భవిష్యత్తు ధ్యేయంగా పనిచేసే ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పద్మిని, ఎర్ర గోపు నాగలక్ష్మి, షేక్ బాషా, పైడియ, షేక్ సుభాని, వి.సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయ దుకాణాలకు వేలంపాట

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయ ఈవో ఆధ్వర్యంలో ఈ వేలంపాటలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ వేలం పాటలో ఎనిమిది పాటలు గాను ఆరు పాటలు మాత్రమే చేపట్టారు. మిగతా రెండు పాటలు మిగిలిపోయాయి అందులో చీరలు జాకెట్లు గాను ఐదు లక్షల 52,000 రెండవ పాట సప్లై సామాగ్రి కొరకు ఈ పాటలో 6,77,000 మూడవ పాట ఫలహాల సాల కూలింగ్ డ్రింక్స్ కొరకు నాలుగు లక్షల పదకొండు వేలు నాలుగవ పాట ఐస్ క్రీమ్ అమ్ముకునేందుకు మూడు లక్షల పదకొండు వేలు గాజులు అట ఆట బొమ్మలు కొరకు రెండు లక్షల 25000, ఆరవపాటగా తలనీలాలు కొరకు 66000 పాట పాడినట్టు ఈవో తెలిపారు. గతం కంటే ఈ ఏడాది రూ.22.42వేలు అమ్మవారికి ఆదాయం రావడం జరిగిందని ఈ వేలం పాటలో వచ్చినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# మండల స్టాక్ పాయింట్లను జేసి తనిఖీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని మండల స్టాక్ పాయింట్ను జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. మార్చి అలాట్మెంట్ కు సంబంధించిన నిత్యావసర సరుకుల స్టాక్ వివరములను పరిశీలించారు .ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చౌక ధరల దుకాణాలకు రవాణా అవుతున్న సోర్టెక్స్ ఫోర్టిఫైడి బియ్యం ,పంచదార స్టాక్ వివరాలను తనిఖీ చేశారు .ఐసిడిఎస్ స్కీం ద్వారా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేయాల్సిన కందిపప్పు పామోలిన్ నూనె యొక్క నాణ్యతను పరిశీలించారు. మార్చ్ అలాట్మెంట్ కు సంబంధించి స్టాక్ ఎగుమతి దిగుమతులకు కావలసిన హమాలీలను అందుబాటులో ఉంచవలసిందిగా గౌరవించార్జికి సూచించారు. ఈ పర్యటనలో జీ వరలక్ష్మి జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ, జయలక్ష్మి గోడౌన్ ఇంచార్జ్, కే.బ్రహ్మయ్య చీమకుర్తి మండల తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ 'మీకోసం'కు 63 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన పిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదుల గురించి ఉన్నతాధికారులు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్‌కుమార్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.6.65లక్షల మిగులు బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం



చీమకుర్తి, మేజరన్యూస్: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జి రాజ్యలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక బడ్జెట్ కు సంబంధించి రానున్న ఆర్థిక సంవత్సరం 2025-2026 కు సంబంధించి వివిధ పద్దుల క్రింద వచ్చు ఆదాయ వ్యయములను అంచనా వేసి, అంచనా ఆదాయమునకు ప్రణాళిక బద్ధంగా రాబట్టుట కొరకు మరియు వ్యయమును సమతుల్యంగా ఖర్చు చేయుటకు తయారుచేసిన 2025-2026 బడ్జెట్ అంచనా రెవిన్యూ ఆదాయం 6కోట్ల34లక్షల87వేల రూపాయలు, మూలధన ఆదాయము 8 కోట్ల 45 లక్షల రూపాయలు, వెరసి మొత్తం 14 కోట్ల 79 లక్షల 87 వేల రూపాయలు, రెవెన్యూ వ్యయము 5 కోట్ల 98 లక్షల 22 వేల రూపాయలు, మూలధన వ్యయము 8 కోట్ల 75 లక్షల రూపాయలు, వెలసి మొత్తం 14 కోట్ల 73 లక్షల 22 వేల రూపాయలు, మిగులు బడ్జెట్ 6 లక్షల 65 వేల రూపాయలు, 7 కోట్ల 25 లక్షల 93 వేల 702 రూపాయలు, మిగులు బడ్జెట్ 7 58 వేల 702 రూపాయలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు... అనంతరం జరిగిన మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశంలో 26అంశాలను ప్రవేశపెట్టగా 24 అంశాలకు కౌన్సిల్ ఏగ్రీవంగా ఆమోదం తెలిపినట్టు, మరో రెండు అంశాలను తిరస్కరించినట్లు సమాచారం. ఈ సమావేశాలలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ పోతురాజు, ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, అకౌంటెంట్ రత్నాకర్, మున్సిపల్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తవనం, పమిడి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలి

**- వర్ధంతుల్లో ఘన నివాళులర్పించిన సిపిఎం నాయకులు -**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు సుందరయ్య భవనంలో నిస్వార్థ ప్రజా నాయకులు, సిపిఎం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శులు తవనం చెంచయ్య, పమిడి కోటయ్యల వర్ధంతులను పురస్కరించుకొని స్థానిక సుందరయ్య భవనంలో నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు అధ్యక్షత వహించారు. సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు అగ్ర నాయకుల్లో పమిడి కోటయ్య, తవనం చెంచయ్య ముఖ్యులన్నారు. ప్రకాశం జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. కూలి పోరాటాలు, భూ పోరాటాలు, విస్తృతంగా నడిపారని అన్నారు. వారు సాధారణ, నిరాడంబర జీవితాన్ని గడిపారని అన్నారు. వారి స్ఫూర్తితో ఇప్పటివరకు కమ్యూనిస్టు ఉద్యమంలోనే కొనసాగుతున్నామని అన్నారు. ముందుగా పమిడి కోటయ్యకి పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత తవనం చెంచయ్యకి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జి. రమేష్, పీ. కల్పన, కే. రమాదేవి, బి. రఘురాం, పార్టీ సీనియర్ నాయకులు జి. నరసయ్య, ఎస్. నరసింహారావు, సత్యం మాస్టర్, ప్రజా సంఘాల నాయకులు, నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలంటూ సీఎంకు లేఖలు

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేయాలని ఆలోచనలో ఉందని అదే జరిగితే గత వైసీపీ ప్రభుత్వం అప్కాస్ ద్వారా ఏర్పాటు చేసిన పొరుగు సేవలు కార్మికుల ఉద్యోగ భద్రత ఉండదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ చీరాల కమిటీ నాయకులు బాపట్ల జిల్లా కన్వీనర్ చిమట వీరాస్వామి అన్నారు. పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా కార్మికులు అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం చీరాల మునిసిపల్ కార్మికులు ఏపి మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటీయు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సామూహిక లేఖలు రాసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ చీరాల కమిటీ నాయకులు బాపట్ల జిల్లా కన్వీనర్ చిమట వీరాస్వామి చీరాల కమిటీ నాయకులు జీ.ఇమ్మానుయేలు, డి.శామ్యూల్, క్రాంతిసాగర్, సింగయ్య, షేక్ చాంద్ బాషా, గొల్లప్రోలు నాగేశ్వరరావు,పి. సురేష్, బి.రాబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ షేక్ సుమయ సేవలు మరువలేనివి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలో సంజీవ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ సుమయకు మాస్టర్ ఆఫ్ సర్జరీ (ప్రసూతి, గైనకాలజీ) విభాగంలో ఉన్నత చదువులు చదవడానికి వెళ్తున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో ఒక మహిళ అయి కూడా ధైర్యంగా ముందుకు వెళ్లి తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఎంతోమందికి పునర్జన్మ కల్పించింది. ప్రతి మహిళ మూర్తికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆమె చేసిన సేవలు గిద్దలూరు ప్రజలు ఇప్పటికీ మరువలేనివన్నారు. అనంతరం వైద్య సిబ్బంది అందరూ కలిసి డాక్టరమ్మకు ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 26న శ్రీనారాయణస్వామి కాకతీయ కమ్మవారి సత్రంలో అన్నదానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం సమీపంలోని నారాయణస్వామి కాకతీయ కమ్మవారి సత్రం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ తెలిపారు.



# మోడల్ ప్యాక్ హౌస్.. మోడల్ కలెక్షన్ సెంటర్



**రూం షెడ్లలో కూరగాయల సాగు**

**రైతులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలి**

**కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి కోటి 40 లక్షలు సబ్సిడీ**

**ప్యాక్ హౌస్ నిర్మాణానికి రెండు లక్షలు సబ్సిడీ**

**కలెక్షన్ సెంటర్ ఏర్పాటుకు 75 శాతం సబ్సిడీ**

**ఆయిల్ ఫామ్ సాగుకు 100 శాతం సబ్సిడీతో మొక్కలు పంపిణీ**

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నమ్మ**

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపొందించడంతో పాటు రైతులకు లాభదాయకమైన వ్యవసాయ ఉత్పత్తులు చేతికందేలా పలు బృహత్తర పథకాలను ప్రవేశపెడుతుందని వాటిని జిల్లాలోని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జన్నమ్మ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారని అన్నారు. పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా పండించిన పంట నిల్వ చేసుకొని, చెడిపోకుండా, గిట్టుబాటు ధరకు రైతులు విక్రయించుకోవటానికి అనువుగా ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రధానంగా జిల్లాలో ఇంకొల్లు, పర్చూరు, చీరాల, బాపట్ల, రేపల్లె ప్రాంతాలలో ఇవి నిర్మాణం చేసుకుంటే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 5000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేసుకోవడానికి సుమారు రూ.3 కోట్లు నుండి రూ.5 కొట్లు లోపు ఖర్చవుతుందని తెలిపారు. 25 శాతం సబ్సిడీతో ఔత్సాహిక రైతాంగానికి ఉద్యానవన శాఖ గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా లంక గ్రామాల ప్రజలు పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు ప్రాంత ప్రజలు కలెక్షన్ సెంటర్లు నిర్మాణం చేసుకొని వారి ఉత్పత్తికి సరైన గిట్టుబాటు ధర, పొందేలా కృషి చేయవచ్చని అన్నారు. 60 అడుగుల పొడవు, 45 అడుగుల వెడల్పు కలిగిన ఒక్కొక్క కలెక్షన్స్ సెంటర్ కు 75శాతం సబ్సిడీతో రూ 11 లక్షల 25 వేల రుణం ఇప్పించి రైతులకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ యూనిట్లు కావలసినవారు వెంటనే ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. తప్పనిసరిగా ఎఫ్‌పిఓ లకు మాత్రమే కలెక్షన్స్ సెంటర్ యూనిట్లు మంజూరు చేయబడతాయని గుర్తు చేశారు. జిల్లాలోని చుండూరు, కొల్లూరు, బట్టిప్రోలు మండలాలను ఆయిల్ ఫామ్ కు అనువైన ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించిందని, ఆ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు కు 100 శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను సరఫరా చేయటం జరుగుతుందని, ఆయిల్ ఫామ్ వేసిన భూములలో అంతర పంట సాగు చేసుకోవటానికి హెక్టారుకు రూ 10,500 అదనపు సహకారం



అందించడం జరుగుతుందని, రైతులకు పంట వచ్చిన తర్వాత మార్కెట్ సదుపాయం కోసం ఇప్పటికే అజంతా సోయా లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. మొక్కలు సరఫరా చేయటం దగ్గర నుండి పంట కొనుగోలు వరకు కంపెనీ పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తుందని, రైతులు ఈ పథకాలను సక్రమంగా వినియోగించుకొని ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని పొందాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా

యూనిట్లు మంజూరు చేస్తుందని దీంతో కోటి 40 లక్షల వరకు సబ్సిడీ రూపంలో పొందవచ్చని తెలిపారు. పండించిన పంటను గ్రేడ్ చేసుకొని, శుద్ధి చేసుకుని విక్రయించటం వలన రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా ప్యాక్ హౌస్ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాకు 27 యూనిట్లు 50 శాతం సబ్సిడీతో అందజేయటానికి సిద్ధంగా ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒక్కొక్క యూనిట్ రూ.4 లక్షలు వ్యయమైతే దానిలో 50 శాతం రెండు లక్షలు రైతులకు సబ్సిడీపై అందుతుందన్నారు. ఏడాది 50 వేల 250 ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగవుతున్నాయని, వాటిలో ఏడాది మిర్చి పంట గణనీయంగా తగ్గిందని తెలిపారు. ప్రధానంగా అరటి, బొప్పాయి, పండ్ల తోటలు సాగవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి అందజేస్తున్న సబ్సిడీలను సక్రమంగా వినియోగించుకొని రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాకు కేటాయించిన యూనిట్లకు సంబంధం లేకుండా అదనంగా రైతాంగం వచ్చినప్పటికీ వారికి యూనిట్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని జన్నమ్మ తెలిపారు.



## జీవన్ హత్య కేసులో భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం, రూ 8.25 లక్షల రిలీఫ్

### దళిత నేత నీలం సమక్షంలో ఉత్తర్వులను అందజేసిన జిల్లా కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐదేళ్ల క్రితం సంచలనం సృష్టించిన పేర్లమెట్ట దళితుడు చింతగుంట్ల జీవన్ హత్య కేసులో భార్య జ్యోతికి దళిత నేత నీలం సమక్షంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, 8.25 లక్షల రిలీఫ్, కేంద్ర ప్రభుత్వ డిఏతో కలిపిన ఎస్సీ, ఎస్టీ మంత్రి పెన్షన్ ఉత్తర్వులు అందజేశారు. 2020 ఫిబ్రవరి 24న చింతగుంట్ల జీవన్ భార్య జ్యోతి తన భర్త కనిపించడం లేదని తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఎట్టకేలకు అగ్రకుల అధికార పార్టీ కులస్తులు దళితుడిని దారుణంగా హత్య చేసి కేసు మాఫీ చేసిన బాధిత కుటుంబానికి పునరావాసం కల్పించకుండా అడుగడుగునా అడ్డుపడినా చివరాఖరికి హైకోర్టును ఆశ్రయించారు. అయిదేళ్ల నీలం నాగేంద్ర న్యాయపోరాటంతో సోమవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 8.25 లక్షల రిలీఫ్, ఎస్సీ ఎస్టీ మంత్రి పెన్షన్ మంజూరు చేస్తే ఉత్తర్వు కాపీ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు గంటా సుబ్బారావు, కార్యదర్శి కాకుమాను రవి, దళిత సభ జిల్లా కన్వీనర్ కసుకుర్తి ఆమెన్‌రాజు, జ్యోతి, బంధువులు ఉన్నారు.





## కమిషనర్ వెంకటేశ్వరరావు విస్తృత పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఐడిఎస్ఎంటి లౌఅవుట్ నందు జరుగుతున్న మురుగు నీరు తొలగింపు పనులను కమిషనర్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ పనులను వీలయినంత త్వరగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అదే విధంగా రాజీవ్ నగర్ ఎక్సటెన్షన్ ప్రాంతంలో పర్యటించారు. ఆ ప్రాంతాల్లో జరుగుతున్న అపార్ట్మెంట్ ప్లాన్ని మరొకసారి పరిశీలించి అందరూ ప్లాన్ ప్రకారం సెట్ బాక్స్ వదిలి నిర్మాణాలు జరుపుతున్నారో...? లేదో...? పరిశీలించారు. అనంతరం రాజీవ్ నగర్ ఎక్సెన్షన్లో గల కాలువని పరిశీలించి దానిని వెంటనే శుభ్రం చేసి కల్వర్ట్ పైపులను మార్చవల్సిందిగా శానిటరీ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. ఉదయం మంగమూరు రోడ్‌లో నిర్మాణం చేపడుతున్న కల్వర్ట్ పనులు పర్యవేక్షించారు.

## డిగ్రీ పరీక్షా ఫలితాల్లో శ్రీహర్షిణి విద్యార్థుల ప్రభంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో జరిగిన మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు శనివారం విడుదల అయినాయి. అందులో శ్రీహర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించారు. బిఎస్సి కంప్యూటర్స్ విభాగంలో ఎస్.ధర్మపావని 9.46 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. ఆర్.వైష్ణవి 9.20 పాయింట్లతో రెండవ స్థానం, వై.హరిప్రియ 9.13 పాయింట్లతో మూడోస్థానం సాధించారు. బిసిఏ విభాగంలో కే మేఘన 9.22 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, ఎస్కే సోఫియా 9.13 పాయింట్లతో రెండో స్థానం, కే.గోవిందమ్మ తొమ్మిది పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో ఏ.కార్తీక్ 8.8 2 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, డి.భువనేశ్వరి 8.63 పాయింట్లతో రెండో స్థానం, రత్నకుమారి 8.4 3 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వా కల్చర్ విభాగంలో పి.నవీన్ కుమార్ 8.75 పాయింట్లతో మొదటి స్థానం, డి.సరస్వతి 8.12 పాయింట్లు రెండవ స్థానం, భాగ్యరాజు 7.95 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ ఫిజిక్స్ విభాగంలో ఈ.హైమావతి 8.45 పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో ఎస్‌కె.నాగిని 7.97 పాయింట్లతో మొదటి స్థానం, ఏ ప్రవళిక 7.54 పాయింట్లతో రెండో స్థానం, పి.వెంకట యశ్వంత్‌రెడ్డి 7.46 గ్రేడ్ పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బిబిఏ విభాగంలో జి.రోహిణి 8.5 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, ఎం.లహరి 8.48 పాయింట్లతో రెండో స్థానం, డి.సిద్ధార్థ 8.18 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ జువాలజీ విభాగంలో ఎన్.రాయ 8.7.లతో మొదటి స్థానం, ఎస్‌కె జరిష్మా బేగం 8.5 పాయింట్లతో రెండో స్థానం, సిహెచ్ లక్ష్మీరూప 8.33 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బిఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో ఎం.పార్వతి 8.83 పాయింట్లతో మొదటి స్థానం, జి.వెలుగొండమ్మ 8.24 పాయింట్లతో రెండవ స్థానం, ఈ ప్రవీణ్ కుమార్ 8.16 గ్రేడ్ పాయింట్లలో మూడో స్థానం సాధించారు. బిఎస్సీ బోటనీ విభాగంలో ఈ జాహ్నవి 7.76 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, బి.నాగలక్ష్మి 7.75 పాయింట్లతో రెండవ స్థానం, బి వర్షిని 7.7.లతో మూడవ స్థానం సాధించారు. బిఏ విభాగంలో కె.తేజశ్రీ 8.15 పాయింట్లతో మొదటి స్థానం, టి.మల్లికార్జున్ 7.65 పాయింట్లు రెండవ స్థానం, ఎస్.వసంత్ కృష్ణ 7.57తో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, ఏవో యాంకర్ శ్రీనివాసరావు, గిరీష్, ప్రతాప్, శంకర్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



ఎస్. ధర్మపావని(COMP) ఎం.పార్వతి(MATHS) ఈ.హైమావతి (PHY) జి.రోహిణి(BBA) కె.తేజశ్రీ (BA) కె.మేఘన (BCA) ఏ.కార్తీక్(BCOM)

### నేడు ఒంగోలుకు మంత్రి సత్యకుమార్, పురంధేశ్వరి

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌లు మంగళవారం ఒంగోలు విచ్చేస్తున్నారని బిజెపి తాజా మాజీ అధ్యక్షులు పివి శివారెడ్డి తెలిపారు. విష్ణుప్రియ కన్వెన్షన్‌లో తమ కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో నూతన దంపతులను ఆశీర్వదించడానికి వస్తున్నట్లు తెలియజేశారు. తెలిపారు.

## ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదివి రాణించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని కష్టపడి చదివి రాణించాలని జిల్లా బాలికా సంరక్షణ అభివృద్ధి అధికారిణి (జిసిడిఓ)హేమలత, ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని కస్తూర్భాగాంధి విద్యాలయంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థినుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతివిద్యార్థిని జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో భయాందోళనకు గురికాకుండా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా కష్టపడి చదవాలని అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కెజిబివి విద్యార్థినులు మంచిప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపి పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. కార్యక్రమంలో జిసిడిఓ హేమల త, ఎంఇఓ కొండారెడ్డి, ప్రిన్సిపాల్ షేక్ రేష్మా, అధ్యాపక సిబ్బంది, పియంసి ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగించే దుకాణాలపై కఠిన చర్యలు: కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్లాస్టిక్ అధికంగా విక్రయించే దుకాణాలపై సోమవారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆదేశాల ప్రకారం శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా తనిఖీలు చేపట్టారు. దుకాణదారుల వద్ద నుండి 8 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు పత్రికా సాధనాల ద్వారా సోషల్ మీడియా ద్వారా పురపాలక సంఘము నుండి ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించిన దుకాణదారులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై రాబోయే రోజుల్లో తనిఖీలలో ప్లాస్టిక్ వాడకం చేసే దుకాణాలపై తీవ్ర చర్యలు ఉంటాయని దుకాణదారులకు తెలియపరిచారు.

## శివ భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మహాత్మా గాంధీ రోడ్డు యూనియన్ బ్యాంక్ పక్కన ఉన్న సోమేశ్వర స్వామి ఆలయం లో రేపు 26.02. 2025 న తెల్లవారుజామున రెండు గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు ఆలయ అర్చకులు ఈ సందర్భంగా బాపట్ల పట్టణ ప్రజలు శివాలయం కు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరు అని తెలియజేశారు సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజిని, కటికం సుబ్బారావు తదితరులు. ఈ సందర్భంగా ప్రజలకు ముందస్తు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈఓపిఆర్‌డిగా అరవింద



పామూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ విస్తరణాదికారి (ఈఓపిఅర్డి)గా అరవింద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పామూరు మేజర్ పంచాయతి ఈఓగా విధులు నిర్వహిస్తు న్న అరవిందకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్యులు అందజేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అరవిందకు మండల అధికారులు అభినందనలు తెలిపారు.

# 2025 కృత్రిమ మేధా సదస్సు కరపత్రిక ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏఐ-డ్రైవన్ కెమిస్ట్రీ : ఇన్నోవేషన్స్ ఇన్ నెక్స్ట్- జెనరేషన్ స్మార్ట్ మెటీరియల్స్, ఫార్మాస్యూటికల్స్ హెల్త్‌కేర్ (ఏ సి ఐ ఎన్ ఎస్ పి హెచ్ -2025) అనే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు కరపత్రిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పరిశోధన రంగాన్ని మారుస్తుందని కొత్త ప్రయోగాలకు మద్దతుగా నిలిచి పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై తమ ఆలోచనలు పంచుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వర రావు మాట్లాడుతూ శాస్త్రీయ పురోగతి అనేది కలిసి పనిచేయడం, జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎల్లప్పుడూ పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. నజీర్ షేక్ మాట్లాడుతూ స్మార్ట్ మెటీరియల్స్, ఔషధ పరిశోధనలో ఏ ఐ విప్లవాత్మక మార్పులను తెచ్చింది. విద్యార్థులు, పరిశోధకులు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్-2 పరెపల్లి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి, రసాయనశాస్త్ర విభాగ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు కన్వీనర్ గా రసాయనశాస్త్ర విభాగాధిపతి డా. చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం, సహ-కన్వీనర్ డా. వి. మాధవరావు, నిర్వహణ కార్యదర్శి గా డా. కె. ప్రసాదరావు వ్యవహరిస్తున్నారు. ఈ సదస్సు అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రాముఖ్యతను కలిగి ఉందని, అందరూ దీనిలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి.నాగయ్య సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి.నాగయ్య మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మోసం చేసి ఆప్కాస్ విధానాన్ని తీసుకువచ్చిందని దీని ద్వారా కాంట్రాక్ట్ ఏజెన్సీల బెడద తప్పిందని ప్రతినెల 1 లేదా 2 తేదీలలో కార్మికుల అకౌంట్లో కట్టు కాకుండా జీతం పడుతుందని అన్నారు. మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి



ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే విధానాన్ని అమలు చేయాలని క్యాబినెట్ ఆలోచన చేసిందని దీని మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌గా వ్యతిరేకిస్తున్నామని మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐ.చంటయ్య, పి.రవి, కె.బాలయ్య, పి.పాపయ్య, డి.రంగయ్య, చెన్నమ్మ, సుబ్బమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫర్మేషన్ యాక్ట్ విభాగం అధ్యక్షులుగా శివప్రసాద్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం వైసిపి రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ విభాగం అధ్యక్షులుగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన వేల్పూరి శివరామ ప్రసాద్ నియమితులయ్యారు.వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో శివరామప్రసాద్ ను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ విభాగం అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా శివరామ ప్రసాద్ మాట్లాడుతూ తన నియమకానికి కృషి చేసిన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి,వరికూటి అశోక్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు



మండల కన్వీనర్ పడమట శ్రీనివాసరావు,భట్టిప్రోలు టౌన్ ప్రసిడెంట్ కుందేటి రమేష్,కౌతరపు శ్రీనివాసరావు,కౌతరపు ప్రసాద్ బి.సుబ్బారావులు పాల్గొని శివరామ ప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల టీం ఆర్గనైజర్లకు నేడు ప్రత్యేక సమావేశం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం టీం ఆర్గనైజర్లుగా నియమితులైన వారు,ఎన్నికల ఏజెంట్లుగా నియమితులైన వారందరితో ప్రత్యేక సమావేశము మంగళవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయటం జరిగిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా



సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భట్టిప్రోలు మార్కెట్ రోడ్ లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు మండల తెలుగుదేశం పార్టీ సమావేశం జరుగుతుం దన్నారు. ఈసమావేశమునకు ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు విచ్చేయుచున్నారని తెలిపారు.ఈ సమావేశము నందు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ముఖ్యమైన విషయములు తెలియచేయబడునని, కావున భట్టిప్రోలు మండలములోని ఎమ్మెల్సీ ఎన్నికల టీం ఆర్గనైజర్లుగా ఉన్నటువంటి సభ్యులందరూ రేపు ఉదయం 11 గంటలకు మార్కెట్ రోడ్ లోని కళ్యాణ మండపం వద్దకు తప్పకుండా హాజరు కావలసినదిగా సాయిబాబా కోరారు.

## మానసిక, శారీరక అభివృద్ధే ధ్యేయం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదవ రోజున అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతిపై సోమవారం మానసిక శారీరక అభివృద్ధి ధ్యేయంగా అనే అంశంపై ఈ శిక్షణలో ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల సంసిద్ధిగా మేళా లక్ష్యాలు ముత్యాలు మాదిరి విధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ యెన్‌టి ప్రసాద్



పిల్లలకు ఎలాంటి ఆటలు ఆడించాలో ఎలా ఆడించాలో శిక్షణలో పాల్గొని అంగన్వాడి కార్యకర్తలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, సూపర్వైజరు ఎల్.విజయ పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుకు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నూతన మున్సిపల్ కమీషనర్ ఐ.శ్రీనివాసులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## ఎంపిడిఓను సన్మానించిన టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: ఎంపిడిఓగా యల్.బ్రహ్మయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, జనసేన మండల నాయకులు సంధాని, తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గుత్తి మహేష్, షేక్ ఖాజా రంతుల్లా, మండ్లా రమణయ్య, ఎర్రగొల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌ను ఉపయోగించుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: చదువు పిజియోథెరపితో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు తమ పని తాము చేసుకోగలుగుతారని సహిత విద్యా జిల్లా సమన్వయకర్త ఎం.జ్యోస్నా అన్నారు. కర్లపాలెం ఇందిరానగర్ లోని భవిత సెంటర్ ను జిల్లా ఐ ఈ కో ఆర్డినేటర్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల ప్రగతిని ,వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోస్నా మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు చదువు, పిజియోథెరపిస్టుతో పాటు ప్రత్యేకఅలవెన్సులు,స్పోర్ట్స్,దివ్యంగుల దినోత్సవాలతో పాటు 21 రకాల వైఫల్యాలకు మెడికల్ టెస్టులు చేయడంతో పాటు వారికి ఉపకరణాలను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రతి సంవత్సరం మే నెలలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను భవిత సెంటర్ చేర్చుకొంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాకాధికారి మనోరంజని, ఐ ఈ ఆర్ పి ఉపాధ్యాయులు నరాలశెట్టి లక్ష్మీప్రసన్న, సి హెచ్ చందన తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికులను రెగ్యులర్ చేయాలి : ఏఐటియుసి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ అన్ని మాస్టర్ పాయింట్లలో నిరసనలు తెలియజేశారు బాపట్ల పురపాలక పారిశుద్ధ కార్మికులు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సభ్యులు మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మోసం చేసి ఆప్కాస్ విధానాన్ని తీసుకువచ్చిందని దీని ద్వారా కాంట్రాక్ట్ ఏజెన్సీల బెడద తప్పిందని ప్రతినెల 1 లేదా 2 తేదీలలో కార్మికుల అకౌంట్లో కట్టు కాకుండా జీతం పడుతుందని అన్నారు. మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే విధానాన్ని అమలు చేయాలని క్యాబినెట్ ఆలోచన చేసిందని దీని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

## ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది

**- డిఆర్‌డిఏ పిడి పద్మ**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని, అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, స్వీప్ నోడల్ అధికారి పద్మ పిలుపు నిచ్చారు. అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని ఆమె చెప్పారు.సోమవారం స్వీప్, ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య ర్యాలీ నిర్వహించారు ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పిసి సాయి బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. చిన్న పొరపాటు చేసినా, ఓట్లు మురిగిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఓటర్లు తమ ప్రథమ ప్రాధాన్యతా ఓటును తప్పనిసరిగా వేయాలని కోరారు. ఈ ర్యాలీలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు ఆచార్య రవి బాబు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

## సుప్రజ్ఞ ఈవెంట్లో ఒక అంశంలో బహుమతులు గెలుచుకున్న బిఇసి



బాపట్ల, మేజర్‌న్యూస్: వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ కళాశాలలో జరిగిన సుప్రజ్ఞ అనే ఈవెంట్లో నిర్వహించిన బెస్ట్ ఔట్ ఆఫ్ వెస్ట్ అనే అంశం పై బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నుండి సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొనగా వారి సృజనాత్మకత, మోడల్ ప్రజెంటేషన్ను మెచ్చి ఆ కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ ఆఫ్ సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ బిఇసి విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రెటరీ మానం నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. షేక్ నజీర్, విభాగధిపతి డా. టి చంద్రశేఖర్, డీన్ సిహెచ్. నాగ సతీష్, అభినందించారు. ఈ సందర్భంగా స్టాఫ్ కో-ఆర్డినేటర్స్ కె.జయసుందర్, ప్రశాంత్ బాబు, బి.రవి ని ప్రత్యేకంగా అభినందించారు.

# పీఎం కిసాన్ రైతుల అకౌంట్లోకి జమ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: పీఎం కిసాన్ 19వ విడత రూ.2వేలు నగదును సోమవారం మధ్యాహ్నం 2.30లకు రైతు సోదరులకు ఖాతాలకు నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. తర్లుపాడు మండలంలో 6276 మంది రైతులకు రూ.1.26 కోట్లు వారి అకౌంట్లోకి విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ పీ.ఎం కిసాన్ కార్యక్రమం 1.12.2018న ప్రారంభించి ఇప్పటికీ 18 విడతలు పూర్తయి ఈరోజు 19 విడతను విడుదల చేశారని, సంవత్సరంలో విడతకు రూ.2వేలు చొప్పున 3 విడతలకు రూ.6వేలును ఫిబ్రవరి, మే, అక్టోబర్ మాసాలలో రైతుల ఖాతాలకు నగదు జమ చేయునని వివరించారు. మండలంలోని రైతు సోదరులందరూ ఈ విషయమును గమనించి నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత



కలిగి ఎవరికైనను నగదు జమ కానీ ఎడల వారు వ్యవసాయ అధికారిని సంప్రదించగలరని కోరారు. సోమ వారం అన్ని రైతు సేవా కేంద్రాలలో టీవీల ద్వారా ప్రధాన మంత్రి చేతుల మీదుగా పీఎం కిసాన్ నిదుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులకు చూపించడం జరిగినదని తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాని ఫోటో ఏర్పాటు చేయాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం భారతీయ జనతా పార్టీ నాయకులు సబ్ కలెక్టర్‌ని కలిసి మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు కోరడమైనది స్పందించిన కలెక్టర్ అందరికీ అధికారులకు సర్క్యులర్ రూపంలో తెలియపరుస్తారని తెలపడం జరిగినది. అదేవిధంగా మార్కాపురం ఎమ్మార్వో చిరంజీవిని కూడా కలిసి చిత్రపటాన్ని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయుటకు బహుకరించడం జరిగినది. మార్కాపురం రైల్వే స్టేషన్ మాస్టర్ కూడా ప్రధాని చిత్రపటం ఇవ్వడం జరిగినది. ప్రభుత్వ కార్యాలయాలలో అందరూ అధికారులు



ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలతో పాటుగా ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో కూడా ఉంచాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, జి.సతీష్, రామకృష్ణ, ఎస్.వెంకటేశ్వర రెడ్డి, శివప్రసాద్, డి, కాసిం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల పరిధిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ఎస్ఐ వి.మహేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు, సైబర్ క్రైమ్‌పై హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల ముఖ్యంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం సైబర్



నేరాలపై అవగాహన సదరు వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కఋషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించాలన్నారు. అదేవిధంగా ప్రమాద పరిస్థితుల్లో దొంగలు అనుమానితులు ఆకస్మికదాడి చేసినప్పుడు డయల్ 100కు సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు పది నిమిషాల్లో అక్కడ చేరుకొని సహాయం అందిస్తారని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన కలిగి ఉండాలని రహదారి నియమాలు పాటించాలి. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమణారెడ్డి, రైటర్ మోహన్, కానిస్టేబుల్ శీను, మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నేతకు డా.కడియాల లలిత్‌సాగర్, పాపారావు నివాళి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డా.కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు కురిచేడులోని వారి నివాసం చేరుకొని పార్థివ దేహకనికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. తదుపరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి సీనియర్ నాయకులు, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, మాజీ పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, టిడిపి సీనియర్



నాయకులు మస్తాన్ వలి, బద్రి, వివిద హోదాల్లో ఉన్న నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గంధం గురునాథం పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్ : ఆర్టీసీ బస్సు ఢీకొనటంతో ట్రక్కులో ఉన్న ఇరువురు వ్యక్తులు గాయపడిన సంఘటన భట్టిప్రోలు సమీపంలోని ఫై ఓవర్ దగ్గర జరిగింది. భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు వ్యవసాయ పనులకు వచ్చి వెళుతున్న అవినిగడ్డ కు చెందిన ట్రాక్టర్ ట్రక్కును రేపల్లె ఆర్టీసీ బస్సు ఢీకొందని ఆయన తెలి



పారు.ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న రేణుక ´య్య,సీత ´య్య ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి తెలిపారు. క్షతగాత్రులను రేపల్లె వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లిస్తేనే మహిళలకు ప్రయోజనం



అద్దంకి, మేజర్‌న్యూస్: తీసుకున్న రుణాల కంతులు సకాలంలో చెల్లిస్తేనే పొదుపు మహిళలకు ప్రయోజనం సమకూరుతుందని జిల్లా రిసోర్సు పర్సన్ దగ్గుబాటి సురేష్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపీఎం, సీసీలు, అకౌంటెంట్లు, వీవోఏలకు జీవనోపాదులు అభివృద్ధి విషయమై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పొదుపు మహిళలకు 0.50 పైసలకే రుణాలు అందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అద్దంకి ఏపీఎం సీహెచ్ కోటేశ్వరరావు నేతృత్వం వహించ గా శిక్షకులు ప్రమీల, సీఆర్పీలు, ఏపీఎంలు, సీసీలు,వీవోఏలు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్యకేంద్రానికి 'వీల్ చైర్' బహుకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో గొరకాయపాలెం వద్ద గల పట్టణ అరోగ్యకేంద్రానికి వీల్ చైర్ బహుకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. కీ//శే. రొటేరియన్ గోరంట్ల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు వంశీ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అన్నారు.పేషంట్ల వినియోగార్థమై వీల్ చైర్ ను వైద్యాధికారి డాక్టర్ గొట్టిపాటి జయసింహకు అందచేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జయసింహ మాట్లాడుతూ రోటరీ సభ్యులు గతంలో కూడా తమసెంటర్ కి అవసరమైన ఫర్నిచర్ ఇచ్చారని, ఇపుడు వీల్ చైర్ ఇచ్చినందుకు రోటరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరరావు,అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా, సిబ్బంది బాబు పాల్గొన్నారు.

## భక్తులకు ఉచిత అన్నదానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శివరాత్రి సందర్భంగా భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని పెదారవీడు మండలం వైడి పాడు గ్రామానికి చెందినకొల్లగట్ల వెంకటనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాల నుండి మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు పాదయాత్రలకు పెద్ద దోర్నాల శ్రీశైలం రోడ్డు శ్రీ సాయి తేజ మార్బుల్స్ పక్కన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లగట్ల సుబ్బరత్తమ్మ కుమారుడు సత్యనారాయణ రెడ్డి, భార్య విజయలక్ష్మి, రెండవ కుమారుడు లక్ష్మీనారాయణ రెడ్డి, మూడో కుమారు డు కాంతరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో వైసిపి ఇంచార్జి దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల గ్రామానికి చెందిన పోలిచర్ల నాయబ్‌రసూల్ గౌస్ బీ దంపతుల ద్వితీయ కుమారుడు ఖాజాహసీన్ వివాహ వేడుకల్లో సోమవారం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని పెండ్లి కుమారుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెండ్లి కుమారుడు సోదరుడు వైసిపి సోషల్ మీడియా కోకన్వీనర్ పి.షరీఫ్ వైసీపీ ఇంచార్జి దద్దాలను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు ఉన్నారు.

## రైతులందరూ విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని ఆరవల్లిపాడు రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులకు విశిష్ట సంఖ్య నమోదు పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలు బీమా తదితర పథకాలు పొందేందుకు భూములు కలిగిన రైతులందరూ విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలన్నారు. సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు నాయక్ మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణతో కలిసి విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ధనరాజ్, గ్రామ సర్పంచ్ బాపనపల్లి శ్రీను, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శివ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్ట్ గాలి సుబ్బారాయుడు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఆదర్శ కమ్యూనిస్ట్ కామ్రేడ్ గాలి సుబ్బారాయుడు అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ గాలి సుబ్బారాయుడు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసు శ్రీనివాస్ గాలి సుబ్బారాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ కమ్యూనిస్ట్ ఉద్యమాలో చురుకుగా పాల్గొన్న నాయకుడు అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం అలుపెరుగని ఉద్యమాలు చేసారన్నారు. ఉపాధ్యాయునిగా, ఉద్యమ కారుణిగా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడు గాలి సుబ్బారాయుడి అని శ్రీనివాసు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకురాలు గాలి లక్ష్మి రాజ్యం, ఖాసీం, నాగేశ్వరావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైపాలెం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే అవినీతిపై చర్యలు చేపట్టాలి

### కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అసైన్డ్ భూములు, సీలింగ్ భూములు, అటవీ భూము లు, ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తూ, అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న ఎర్రగొండపాలెం సబ్ రిజిస్టార్, కార్యాలయ సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలులోని స్థానిక ఎంఎస్‌పిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెంలో ప్రభుత్వ అసైన్డ్ భూములు, సీలింగ్ భూములు, అటవీ భూములులకు నకిలీ పత్రాలు సృష్టించి, యదేచ్చగా రిజిస్ట్రేషన్ చేస్తున్న సబ్ రిజిస్టర్, అదే కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌లపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు తప్పు చేశారనే పేరుతో తహసిల్దార్, సర్వేయర్, విఆర్ఓలను సస్పెండ్ చేసి, రిజిస్టర్ కార్యాలయం సబ్ రిజిస్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోక పోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేవలం దళితులైన రెవిన్యూ ఉద్యోగులపైనే చర్యలు తీసు కుంటున్నారా, లేక అవినీతికి పాల్పడ్డ అధికారుల ఏ శాఖలో ఉన్న వారందరి పైన కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రాంతంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి, ఇటీవల కాలంలో జరిగిన రిజిస్ట్రేషన్లు అన్నిటి పైన న్యాయ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎర్రగొండపాలెంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన అన్ని రకాల భూములపై జరిగిన రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక విచారణ చేపట్టాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పిఎస్ ప్రతినిధులు గద్దేత్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, సురేష్ ,గంగవరపు శేఖర్, వంశీ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన పోరాడాలి

### పిసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యానికి అత్యంత విలువైన వేదికను వైయస్ జగన్ నిర్వీర్యం చేస్తున్నారని, ప్రజల పక్షాన పోరాడి ప్రజల మన్నలను పొందాలి కానీ లేని రాణి ప్రతిపక్ష హోదా కోసం సభను వాకౌట్ చేయడం దుర్మార్గమని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన రోజు అసెంబ్లీకి వైయస్ జగన్ వెళ్లి మళ్లీ ఈరోజు వెళ్లి కేవలం ఏడు నిమిషాల్లో వాకౌట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి పోరాడాల్సింది పోనీఇచ్చి వ్యక్తిగత ప్రతిపక్ష హోదా అడగటం లేని బలాన్ని రాని బలాన్ని వైసీపీని ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని ఆ మాత్రం కూడా అవగాహన లేకుండా జగన్ దానికోసం పోరాటం చూస్తే ఆయనకు ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని శ్రీపతి విమర్శించారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఒక సభ్యుడు 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు వేయవచ్చని నిబంధనలో ఉంది కాబట్టి ఈరోజు తన స్వార్థం కోసం వచ్చాడే తప్ప ప్రజల సమస్యలు వెలుగెత్తుదామని వారికి అండగా ఉందామని ఏ కోశానా మచ్చుకైనా జగన్‌లో కనపడటం లేదని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు గెలిచినా ఈరోజు ప్రభుత్వాన్ని ముప్పతిప్పుల పెట్టించే వాళ్ళమని ఇకనైనా జగన్మోహన్ రెడ్డి బేషజాలకు పోకుండా అనేక కోట్లతో ప్రజాదనంతో నిర్వహిస్తున్న అసెంబ్లీకి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రభుత్వాన్ని నిడదీస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని శ్రీపతి ప్రకాశం తెలియజేశారు.

## జిజిహెచ్‌లో ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ మానేజ్మెంట్‌పై వర్క్‌షాప్

ఒంగోలు, మేజర్‌న్యూస్: అధునాతన వైద్య పరికరాలు వాటిని ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా నేర్చుకోవాలని, అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో రోగిని కాపాడే సామర్థ్యం వస్తుందని జిజి హెచ్ సూపరిండెంట్ డా. టి. జమున పేర్కొన్నారు. జిజిహెచ్‌లో సైరిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ మానేజ్మెంట్‌పై వైద్య సిబ్బందికి నిర్వహించిన వర్క్ షాప్‌ను ఆమె ప్రారంభించారు. పరికరాల పని తీరును తెలుసుకుని, వాటి నిర్వహణ ఎంతో ముఖ్యమని నర్సింగ్ సిబ్బందికి ఉద్భోదించారు. డివిజన్ మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ పరికరాలు అందుబాటులో వుంచటం మాత్రమే కాకుండా పీరియాడికల్‌గా సిబ్బందికి శిక్షణ ఇస్తామని అప్డేట్స్ అవ్వాల్సిన అవసరం గుర్తించి మా సంస్థ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం సైరిక్స్ సిబ్బంది వెంటిలేటర్, డిఫాబ్యులేటర్ పని తీరు సాంకేతిక సమస్యలను అధిగమించడం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది అనుమానాలను నివృత్తి చేశారు. జిజిహెచ్ విభాగ ఇంజనీర్స్ సురేష్, జిల్లా ఇంచార్జ్ సురేష్ బాబు, జాషువ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యహరించారు. బయోమెడికల్ టెక్నీషియన్ శరత్, సౌజన్య పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి పటిష్టమైన పోలీస్ బందోబస్త్: సిఐ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకంలో జరగనున్న మహా శివరాత్రి మహోత్సవలకు పటిష్టమైన పోలీస్ బందోబస్త్ నియమించనున్నట్లు త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ తెలిపారు. సోమ వారం సాయంత్రం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మహాశివరాత్రి జాగరణకు వచ్చేభక్తులు రాకపోకలు సాగించేందు ఎలాంటి సమస్య లేకుండా చేసేందుకు భారీ పోలీస్ బందోబస్త్‌ను పటిష్టంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోలీస్ బందోబస్త్‌కు ఒక డీస్పీ, ముగ్గురు సీఐలు, పదకొండు మంది యస్ఐలతోపాటు నూటా యాభై మంది పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నట్లు సీఐ అస్సాన్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయం చుట్టూ నాలుగు ద్వారాలు వద్ద బందోబస్త్‌ను నియమిస్తూ, సీసీ కెమెరాలతోపాటు మూడు డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో సీఐతోపాటు యస్ఐ శివ బసవరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు విశిష్ట నమోదు సంఖ్యపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని దోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాలలో రైతు విశిష్ట నమోదు సంఖ్య అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ కిన్నెర శాంతి పాల్గొని రైతు విశిష్ట సంఖ్య ముఖ్య ఉద్దేశ్యన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మండల వ్యవసాయ అధికారి పాల్గొని పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత కింద 5709 మంది రైతు కుటుంబలకు 1.14 కోట్ల రూపా యలు సోమవారం ప్రధాన మంత్రి రైతులకు నగదును విడుదల విడుదల చేయడం జరిగింది. రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానం సాధించిన కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లాలో ప్రథమ స్థానం సాధించిందని డాక్టర్ కె.శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారి వారి పనితీరును బట్టి గ్రేడులు ప్రకటించారని, ఇందులో కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచే స్తున్న సిబ్బంది ఓ.పి, ఐపి, డెలివరీ, ల్యాబ్ టెస్ట్ తదితర నిర్దేశించిన కార్యక్రమాలు సంపూర్ణంగా నిర్వహించడంతో ప్రథమ స్థానం సాధించిందని వైద్యాధికారులు శ్రీనివాస రావు, రమ్య జ్యోతి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఆసుపత్రిలో ఓపి పెరగడానికి గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించారని, రాబోయే రోజుల్లో కూడా సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వర్తించి మొదటి స్థానంలోనే ఉంచాలని వైద్యాధికారి కోరారు.

## శివ భక్తులకు అల్పాహారం ఏర్పాటు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామంలో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్న శివభక్తులకు మాజీ ఎంపీపీ చిన్న కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని శివ భక్తులకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ఎంపీపీ చిన్న కోటిరెడ్డి ఆయన తనయుడు ఏరువా సేనా రెడ్డి భక్తుల కోసం అల్పాహారం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జి, జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ తోకల ఆవుల యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా శివ కృష్ణరెడ్డి, పెద్దా ఆరవీడు మండలం సోషల్ మీడియా కో కన్వీనర్ ఎర్వ మల్లికార్జున రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలం సబ్ యూనిట్ పరిధిలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దోర్నాలలో సీజనల్ వ్యాధుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.రమేష్ బాబు, సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కూలర్‌లు, ఫ్రిజ్‌లు, పూల కుండీలు, తొట్లు, కొబ్బరిబోండాల నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధుల నివారణకు అవకాశం ఉంటుంది అని కూడా చెప్పారు. ప్రజలు దోమ తెరలు వాడాలని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రునాయక్, సిహెచ్ఓ సూర్యకుమారి, పీహెచ్ఎన్.పద్మావతి, ఎంఎల్ హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు వెంకటేశ్వరరెడ్డి, భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ నిధులు మంజూరు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పీఎం కిసాన్ నిధికి సంబంధించిన నిధులు 9545 మంది రైతులకు రూ. 1.91 కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కిసాన్ సమ్మాన్ సమరోహ్ కార్యక్రమాన్ని భాగల్ పూర్ బీహార్ నుండి పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన 19వ విడత నిధులు విడుదల చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రత్యక్షంగా టీవీల్లో చూపించి, ప్రధానమంత్రి ప్రసంగాన్ని వివరించారు. ముండ్లమూరు మండలం కు సంబంధించి 9545 మంది రైతులకు రూ.9 కోట్ల 91 లక్షలు నిధులు నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాలో తమ చేయడం జరిగిందని తెలిపారు. పిఎం కిసాన్ పథకం ద్వారా భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఏడాది రూ. 6000 వేలు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మోటుపల్లి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: కాకతీయులు, చోళ్లు రాజుల నాటి అభయ శాసనాల భద్రత కొరకు మోటుపల్లిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మోటుపల్లిలోని వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై సంబంధిత అధికారులు, ఎన్జీవోలతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. కాకతీయ గణపతి దేవుని అభయ శాసనం, అన్న పోతారెడ్డి అభయ శాసనం, ప్రౌడ దేవరాయల అభయ శాసనాలను భద్రపరుస్తామని కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం దేవాలయం సమీపంలో మ్యూజియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయులకు ముందు కొండవీటి రాజుల శాసనాలు, కాకతీయుల నాటి శాసనాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తవ్వకాలలో 13 చారిత్రాత్మక పంచ లోహ విగ్రహాల లభ్యం కాగా వాటిని విజయవాడ హైదరాబాద్ లోని నాంపల్లి స్టేట్ మ్యూజియంలో భద్రపరిచి విషయాలను ఆయన వివరించారు. వాటిని తప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విజయవాడలోని బాపూ మ్యూజియంలో భద్రపరిచిన వీరభద్ర స్వామి విగ్రహాన్ని మోటుపల్లకి తెప్పిస్తామన్నారు. మోటుపల్లి దేవస్థానంలో తమిళనాడు, సంస్కృతంలో లిఖితమైన అభయ శాసనాలను తెలుగులోకి అనువాదించి రాళ్లపై చెక్కిస్తామని కలెక్టర్ తెలిపారు. చారిత్రాత్మక సంపదను భద్రపరచడం, ప్రజలందరూ సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. పురావస్తు శాఖ పరిశోధకులు సహకారంతో పనులు చేయాలన్నారు.

## శివ స్వాములకు రెడ్డి సంక్షేమ సేవా సంఘం అల్పాహారం, పండ్లు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురం నుండి శ్రీశైలం కాలినడకన వెళ్ళు శివ స్వాములకు శివ భక్తులకు అల్పాహారం వాటర్ ట్యాంకరు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు మారంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (కరాటే)10వేలు, చందులూరి సత్యనారాయణ రెడ్డి (సత్యం)6వేలు, గుండా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి (సాఫ్ట్ వేర్) అయ్యవారిపల్లె 5వేలు, డాక్టర్ సాని కొమ్ము అశోక్ రెడ్డి 5వేలు , మాలపాటి వెంకటరెడ్డి ( మొద్దు) 5వేలు ఇచ్చారు. వారికి రెడ్డి సంక్షేమ సేవా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తిరుమల రెడ్డి రామిరెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి, కర్ణ వెంకట నరసింహారెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, డి.వెంకటేశ్వర రెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, గోగిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, గొగిరెడ్డి కాశిరెడ్డి, బట్టగిరి లక్ష్మిరెడ్డి ,బట్టగిరి రంగారెడ్డి, ఎస్.వి.రమణా రెడ్డి, కె.పిచ్చిరెడ్డి, కె.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో 6వతరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకు ఈ నెల 24 నుండి మార్చి 31 వరకు ఆన్లైన్‌లో ఒఒఒ.ఋజూఎం.ఋజూ.ప్ర్శీజ.ఱఅ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేయగోరు విద్యార్థులు ఓసి, బిసి విద్యార్థులు01-9-2013 నుండి 31-08-2015 మధ్య ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2011నుండి31-08-2015మధ్య జన్మించిన వారై ఉండి ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదో తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి. ప్రవేశము కొరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు 5వ తరగతి స్థాయిలో 20-04-2025 ఆదివారం ఉదయం10 గంటల నుండి 12వరకు ప్రవేశపరీక్ష ఆదర్శ పాఠశాల ముండ్లమూరులో నిర్వహించబడునని తెలిపారు. ముండ్లమూరు మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె. పూర్ణచంద్రరావు కోరారు.

## ఆలపాటిని అత్యంత మెజార్టీతో గెలిపించాలి: కుమారస్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్, అనగాని శివప్రసాద్ ఆదేశాలతో సోమవారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు ఆలపాటి గెలుపు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలతో దూసుకుపోతుంది. అభివృద్ధి సంక్షేమానికి తోడుగా పట్టభద్రులు మీ ఓటును ఒకటో ప్రాధాన్యతపై వేసి ఆలపాటిని గెలిపించి అభివృద్ధికి తోడుగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త మత్తి భాస్కర్ రావు, మత్తి శ్రీనివాస రావు, సనక శ్రీనివాసరావు, ప్రసాదం వెంకటేశ్వరరావు, గంజాల గోపిరెడ్డి, మత్తి బాలాజీ, బి వి ఆర్ మాస్టారు, వీరంకి వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## చావలి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి లో కూటమి ప్రభుత్వం బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదట(1)ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను సోమ వారం డోర్ టు డోర్ తిరిగి అభ్యర్థించడమైనదని గ్రామ సర్పంచ్ అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓమలుపు,వారు విద్యాలయాలు స్థాపించి ఎందరికో విద్యాభ్యాసం చేసినటువంటి ఘనత వారికి ఉన్నదని,అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే విద్యావంతులకు ఎంతో ఉపయోగకరం,అభివృద్ధిలో తోడ్పాటు అని,ప్రతి ఒక్క ఓటర్ ను అభ్యర్థించడమైనదని గ్రామసర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో దండే సుబ్బారావు, లంకోజీ మల్లేశ్వరరావు,జి పార్ధసారధి, పట్టెల దాశరధి,గోపాలం సుబ్బారావు, తోట వెంకట సుబ్బారావు మరియు తెలు గుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పియం కిసాన్ బీమాలో రైతుల పేర్లు నమోదు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి కిసాన్ బీమాలో రైతుల పేర్లను నమోదు చేయించాలని కలెక్టర్ తెలిపారు. తదుపరి వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1.38 లక్షల మంది రైతులను నమోదు చేయించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1.18 లక్షల మంది రైతుల పేర్లను మాత్రమే చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో రైతులను చైతన్య పరచడంతోపాటు సభ్యత్వ నమోదు వేగంగా పూర్తయ్యేలా వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో సిబ్బంది సహకారం తప్పనిసరిగా ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత మృతి నివాళులర్పించిన కడియాల లలిత్‌సాగర్

కురిచేడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాఎ కడియాల లలిత్ సాగర్ గారు కురిచేడు లోని వారి నివాసం చేరుకొని పార్థివ దేహకనికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. తదుపరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.